# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 338 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ మంగళవారం 6 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-







## భారతీయుల కలల్ని నిజం చేస్తున్న రతన్ టాటా



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కరోనా తర్వాత అమాంతం మన మొబైల్ ఫోన్లు.. ల్యాప్ టాప్ ధరలు భారీగా పెరిగాయి. అంతేనా.. కార్లు.. మోటార్ బైకుల డెలివరీ బాగా లేట్ అయ్యింది. కొన్ని కంపెనీల్లో కార్లను బుక్ చేస్తే ఆర్నెల్లకు **మిగతా 2లో..**

## బంగ్లా ప్రధాని రాజీనామా



**ఢాకా :** రోడ్లపైకి లక్షల మంది జనం.. వందలాది ప్రాణాలు బలి.. వేలాదిగా ఆస్తుల నష్టం.. బంగ్లాదేశ్‌లో కొన్ని రోజులుగా జరుగుతున్న సంక్షోభం ఇది. తగ్గినట్లే తగ్గిన ఆందోళనలు ఆదివారం మరింత పెట్రేగాయి.. ప్రధాని రాజీనామా చేయాలంటూ విద్యార్థులు వీధుల్లోకి వచ్చారు. వారికి **మిగతా 2లో..**

## సైనిక పాలనగా బంగ్లా



**మోడీ జై శంకర్ సీరియస్ డిస్కషన్ !**

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** పొరుగు దేశం బంగ్లాదేశ్ లో ఆందోళనకరమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రజా ప్రభుత్వం కుప్ప కూలింది. ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేశారు. అక్కడ సైనిక ప్రభుత్వం **మిగతా 2లో..**

# మళ్ళీ నాటి బాబును చూస్తారు !



**ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా ఏర్పాటు చేసిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికరమైన వ్యాఖ్యలే చేశారు. ఒక వైపు నేను మారిపోయాను అంటూనే మరో వైపు 1995 నాటి బాబుని చూస్తారు అని ఆయన వ్యాఖ్యానించారు. తాను మారాను అని బాబు చెప్పారు. గంటల తరబడి ఇక మీదట తన ప్రసంగాలు ఉండవని ఆయన చెప్పారు. తాను ఏది చేప్పినా సూటిగా స్పష్టంగా చెబుతాను అని తాను సైతం సమయం చూసు కుంటూ వుంటాను అని అన్నారు.**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

తాను నాలుగోసారి సీఎం అయ్యాక అత్యధికంగా మీటింగ్ ని అడ్రస్ చేసిన సమయం గంటన్నర అని ఆయన అన్నారు. దాదాపుగా అన్ని మీటింగ్స్ ని అరగంట కంటే ఎక్కువ టైం లేకుండా తాన ప్రసంగం ఉంటోందని చెప్పారు. అంతే కాదు మీటింగ్ అర్థవంతంగా జరగాలని ఆయన కోరారు. సబ్జెక్ట్ తో ఎవరైనా రాకపోయినా మళ్ళీ మీటింగ్ పెట్టుకుందామని చెబుతున్నాను తప్ప టైం వేస్ట్ చేయడం లేదని ఆయన గుర్తు చేశారు. ఇదిలా ఉంటే తాను సమర్ధతలో గుడ్ అడ్మినిస్ట్రేషన్ లో మళ్ళీ 1995 నాటి పీరియడ్ కి వెళ్తాను అని బాబు స్పష్టం చేశారు. ఆనాడు తాను ఎంతో డైనమిక్ గా ఉండేవాడిని అని చెప్పారు. అప్పట్లో తరచూ ఆకస్మిక తనిఖీలు చేయడం ద్వారా పాలనలో వేగం పెంచామని అన్నారు. ఇపుడు కూడా మళ్ళీ అలాంటి సడెన్ సర్ప్రైజ్ విజిటింగ్స్ ఉంటాయని బాబు హింట్ **మిగతా 2లో..**

## ప్రజలు అందుకే మమ్మల్ని గెలిపించారు



పరిపాలన పరంగా రాష్ట్రంలో సమూల మార్పు రావాలన్న ప్రధాన ఉద్దేశంతోనే ప్రజలు పూర్తి మెజారీతో తమ కూటమికి అధికారాన్ని అప్పగించారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తాజాగా కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న పవన్ కల్యాణ్.. ప్రజల ఆశలు, **మిగతా 2లో..**

### ఎమ్మెల్సీ పోరు..

## జనసేనకు సవాలేనా..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**


ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి స్థానిక సంస్థల కోటలో ఎమ్మెల్సీ ఎన్నికలకు రంగం సిద్ధమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రతిపక్ష వైసిపి ఇప్పటికే తన అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను ఎంపిక చేసింది. బలమైన సామాజిక వర్గం, ఆర్థికంగా బలంగా ఉండటంతో పాటు గ్రూపు రాజకీయాలను సైతం మేనేజ్ చేయగలిగే సామర్థ్యం సత్యనారాయణ సొంతం. ఈ నేపథ్యంలో ఆయనను ఎంపిక చేయటం రాజకీయంగా వైసీపీకి కలిసి వస్తుందని ఒక అంచనా. పైగా **మిగతా 2లో..**

## భరత్ రామ్ నిన్న 72వేల మంది ఛీ కొట్టారు...

4



## 'వర్గీకరణ'.. మిత్రపక్షాల అసమ్మతి స్వరం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రాలు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చేసుకోవచ్చంటూ గత వారం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై క్రమంగా రాజకీయ పార్టీలు తమ నిరసన స్వరాలు వినిపిస్తున్నాయి. తీర్పు వచ్చిన చాలా పార్టీలు మద్దతు తెలిపాయి. వ్యతిరేకించేవాటి వాయిస్ మాత్రం క్రమంగా బయటకు వస్తోంది. ఇవి దక్షిణాది కంటే ఉత్తరాది నుంచి వస్తుండడం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సారథి అయిన బీజేపీకి కలవరం రేపుతోంది. అసలే అతి స్వల్ప మెజారిటీతో మిత్రపక్షాలపై ఆధారపడుతూ నెట్టుకొస్తున్న బీజేపీకి ఇది మింగుడుపడని పరిణామమే. 11 ఏళ్ల క్రితం కేసులో యావజ్జీవ శిక్ష.. తాజాగా హైకోర్టు నిర్దోషిగా తీర్పు కట్ చేస్తే? బిహారీ పాసవాన్.. ఉత్తర భారతదేశం అంటే కులాల మేళా. అగ్ర వర్ణాలకు దీటుగా **మిగతా 2లో..**

## విశాఖలో చిన్న ఎన్నిక.. పెద్ద రచ్చ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసి టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. అయితే ఇప్పుడు మరో చిన్న ఎన్నికకు రంగం రెడీ అయింది. ఇది పేరుకు చిన్నదే అయినా తెరవెనుక మాత్రం పెద్ద ఎత్తున లాబీయింగ్ జరుగుతోంది. అసెంబ్లీలో 11 స్థానాలకే పరిమితమైన వైసీపీ తన హవాను చాటుకోవడం కోసం ఈ చిన్న ఎన్నికను కూడా పెద్దదిగా భావిస్తుంది. ఇక వైసీపీకి చెక్ పెట్టే విషయంలో ఏ అవకాశాన్ని వదిలిపెట్టుకోకూడదని భావిస్తున్న కూటమి ప్రభుత్వం... కూడా సవాల్‌గా తీసుకుంది. దీంతో విశాఖపట్నంలో **మిగతా 2లో..**

### జగన్‌కి ప్రాణహాని...

## హైకోర్టులో పిటిషన్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ సీఎం వైఎస్ జగన్ తనకు ప్రాణ హాని ఉందని ఏకంగా ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. తనకు తగిన భద్రతను రక్షణను కల్పించకుండా ఉద్దేశ్య పూర్వకంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని తనకు ఇచ్చే సెక్యూరిటీని బాగా తగ్గించింది అని జగన్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ పిటిషన్ ని విచారణకు హైకోర్టు స్వీకరించింది. ఇదిలా ఉంటే జగన్ సీఎం గా దిగిపోయే నాటికి ఆయనకు 900 మందితో బలమైన భద్రత ఉండేది. దానిని జూన్ 3తో తొలగించారు. కొత్త ప్రభుత్వం ఆ తరువాత ఏర్పడింది. ఈ క్రమంలో తనకు తగిన భద్రత లేదని తనకు ప్రాణ హాని ఉందని భావిస్తూ జగన్ న్యాయస్థానం ముందుకు వచ్చారు. అంతే కాదు కావాలనే ఏకపక్షంగా కూటమి ప్రభుత్వం తనకు ఉన్న భద్రతను తొలగించింది అని ఇదంతా తనను భౌతికంగా అంతమొందించే లక్ష్యంతోనే అని జగన్ తీవ్రమైన అనుమానం తో కూడిన ఆరోపణలను పిటిషన్ లో పేర్కొన్నారు. తనకు **మిగతా 2లో..**

## వాలంటీర్లకు శుభవార్త అందినట్లే ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో వాలంటీర్ల భవిష్యత్తు ఏమిటి అన్న చర్చ నడుస్తోంది. వాలంటీర్లకు గత రెండు నెలలుగా జీతాలు లేవు. తాజాగా వాలంటీర్ల వాట్సప్ గ్రూపులను తొలగించాలని ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన మేరకు ఆయన వాలంటీర్లకు గ్యారంటీ ఇచ్చారు. వాలంటీర్ల భవిష్యత్తుకు ఎలాంటి ఢోకా లేదని అన్నారు. వారికి ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన హామీలను **మిగతా 2లో..**

## ప్రవాసులకు రేవంత్ ఆహ్వానం



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** గడిచిన కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ నోటి నుంచి పదే పదే ఫ్యూచర్ సిటీ మాట రావటం తెలిసిందే. హైదరాబాద్.. సికింద్రాబాద్.. సైబరాబాద్ మాదిరే.. ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతామంటూ ఇటీవల ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లోనూ పలుమార్లు చెప్పిన సీఎం రేవంత్.. తాజాగా అమెరికాలో పర్యటిస్తున్న సందర్భంలోనూ ఇదే విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించటం గమనార్హం. అంతేకాదు.. న్యూజెర్సీలోని తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసులతో భేటీ **మిగతా 2లో..**

### తాజా పోల్ సర్వేలో

## ట్రంప్‌ను దాటేసిన కమలా



**వాషింగ్టన్ :** ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికలు నాటకీయ మలుపులు తిరుగుతున్నాయి. డెమోక్రటిక్ అభ్యర్థిగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ బరిలో ఉన్న వేళలో ఆయనకంటే మెరుగైన అభ్యర్థిగా ట్రంప్ నిలిచారు. పలు సర్వేలు.. పోల్ ఫలితాలు ఆయనకు స్పష్టమైన అధిక్యతను కట్టబెట్టాయి. అయితే.. అనూహ్యంగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో బైడెన్ స్థానంలో కమలా హారిస్ రంగంలోకి దిగటంతో వాతావరణం ఒక్కసారిగా మారింది. మొన్నటివరకు ట్రంప్ నకు పోటాపోటీగా ఉన్న అధిక్యత స్థానే.. ఇప్పుడు ట్రంప్ ను దాటేసినట్లుగా తాజా పోల్ సర్వే ఫలితాలు వెల్లడిస్తున్నాయి. కొన్ని **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## భారతీయుల కలల్ని నిజం చేస్తున్న రతన్ టాటా

కానీ డెలివరీ ఇవ్వలేమని చెప్పేయటం తెలిసిందే. దీనికి కారణం సెమీ కండక్టర్ చిప్ ల కొరతతో. సౌత్ కొరియా మీదా చైనా మీదా ఆధారపడి.. వారు పంపే సెమీ కండక్టర్ చిప్ ల మీదనే మన మాన్యుఫాక్చరింగ్ ఉండటంతో ఈ సమస్య తలెత్తింది. అలా అని సెమీ కండక్టర్ చిప్ తయారీ అంత సులువైనది కాదు. సాదాసీదాగా స్టార్ట్ చేసేందుకు వీల్లేనిది. మారిన టెక్నాలజీతో ప్రతి ఎలక్ట్రికల్.. ఎలక్ట్రానిక్ వస్తువులకు ఈ చిప్ ల అవసరం అంతకంతకూ పెరిగే పరిస్థితి. వాటిని విదేశాల నుంచి దిగుమతి చేసుకోకుండా.. స్వదేశంలోనే తయారీ చేసే సత్తా ఉన్న కంపెనీలు చాలా చాలా తక్కువ. ఇంత ఎదిగామని చెప్పుకుంటున్న మనకు సెమీ కండక్టర్ చిప్ తయారు చేసే పరిశ్రమలు లేకపోవటం ఏమిటన్న వెలితి ఈ మధ్యన భారతీయుల్లో ఎక్కువ అవుతోంది. ఇలాంటి వేళ.. అప్పట్లో రతన్ టాటా సెమీ కండక్టర్ చిప్ పరిశ్రమను భారత్ లో నెలకొల్పితే.. మనకు అవసరమైన చిప్ లను మనమే తయారు చేసుకోవటంతో పాటు.. విదేశాల మీదా ముఖ్యంగా చైనా.. సౌత్ కొరియా మీద ఆధారపడటం తగ్గుతుందని భావించారు. ఈ చిప్ తయారీ కేంద్రానికి తాజాగా రతన్ టాటా శంకుస్థాపన చేశారు. దీనికి అసోం వేదికగా మారింది. అసోంలోని మోరిగావ్ జిల్లాలోని జాగిరోడ్ లో ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేవారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సమక్షంలో జరిగింది. ఈ ప్లాంట్ నిర్మాణానికి రూ.27వేల కోట్లు ఖర్చు అవుతుందన్నది అంచనా. ఈ ప్లాంట్ పూర్తి అయ్యాక దాదాపు 27వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

## బంగ్లా ప్రధాని రాజీనామా

బంగ్లాదేశ్ అధికార పార్టీ కార్యకర్తలకు జరిగిన ఘర్షణల్ల 100 మందిపైగా ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దీంతో హింసాత్మక ఘటనలు చెలరేగి.. దేశం అట్టుడుకింది. ఆదివారం, అంతకుముందు జరిగిన ఘర్షణల్లో మొత్తం 300 మంది చనిపోయారు. ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంగా ఉన్న ప్రజలు తిరుగుబాటు చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో ముందుజాగ్రత్తగా ఢాకా ప్యాలెస్ ను వీడిన ప్రధానమంత్రి షేక్ హసీనా.. సురక్షిత ప్రాంతానికి హెలికాప్టర్ లో వెళ్లిపోయారు. ఆందోళనల ఉద్ధృతి రీత్యా ఆమె పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం.

**రిజర్వేషన్ల చిచ్చు :** బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల వివాదం ఇక్కడవరకు తీసుకొచ్చింది. గత నెలలో అల్లర్లను అదుపుచేయడంలో ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం విఫలమైంది. మళ్లీ ఇంతలోనే వివాదం రేగి వందల ప్రాణాలు పోయాయి. అసలు ఏమిటీ రిజర్వేషన్లు అని చూస్తే.. బంగ్లాదేశ్ కు పాకిస్థాన్ నుంచి స్వాతంత్ర్యం కోసం 1970ల మొదట్లో ఉద్యమం జరిగింది. భారత్ చొరవతో 1971లో వారికి స్వాతంత్ర్యం వచ్చింది. ఈ ఉద్యమంలో పాల్గొన్నవారికి 30 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు షేక్ హసీనా ప్రభుత్వం ప్రయత్నాలు చేయగా సుప్రీం కోర్టు అడ్డుకుంది. అయితే, మధ్యలోనే ఇది యువతకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. అసలే ఉద్యోగాలు లేని తమకు రిజర్వేషన్లు మరింత దెబ్బ అని భావించిన వారు వీధుల్లోకి వచ్చారు. నిరసనలు హింసాత్మకంగా మారడంతో సుప్రీం కోర్టు రిజర్వేషన్లను 5 శాతానికి తగ్గించాలని సూచించింది. 93 శాతం ప్రతిభ, 2 శాతం మైనారిటీలు, దివ్యాంగుల రిజర్వేషన్లు కేటాయించాలని పేర్కొంది. అయితే, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆందోళనకారుల డిమాండ్. అల్లర్లలో భారీగా జనం చనిపోయారు. కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులిచ్చినా వెనక్కి తగ్గలేదు. పోలీసు కాల్పుల్లోనే వందలమంది చనిపోయారు. దీంతో ప్రజాగ్రహం మరింత పెరిగింది. సుప్రీం తీర్పు తర్వాత కూడా హసీనా ప్రభుత్వం రిజర్వేషన్లపై వెనక్కి తగ్గలేదు. ఆదివారం ఢాకాలోని ఆర్బీబీ(రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ బంగ్లాదేశ్)కు ఆందోళన కారులు నిప్పు పెట్టారు. ప్రభుత్వ కార్యాలయాలను ధ్వంసం చేశారు. షాపింగ్ మాళ్లను, ప్రైవేటు ఆస్తులను కూడా తగుల పెట్టారు. కర్ఫ్యూ విధించినా.. విద్యార్థులు లెక్కచేయకుండా దూసుకువస్తున్నారు.

**ప్రధాని ఇంటి ముట్టడి.. హసీనా పరార్ :** సోమవారం ప్రధాని హసీనా నివాసాన్ని ఆందోళనకారులు ముట్టడించి అందిన కాడికి దోచుకున్నారు. దీన్ని పసిగట్టిన హసీనా అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆమె హెలికాప్టర్ లో పిన్లాండ్ కు భారత్ లోని పశ్చిమ బెంగాల్ కు వెళ్లారన్న కథనాలు వస్తున్నాయి. కాగా, ఆందోళనకారులను అణచివేయాలన్న హసీనా కుమారుడి ఆదేశాలను సైన్యం పట్టించుకోవడం లేదు.

## సైనిక పాలనగా బంగ్లా

ఏర్పాటుకు చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి. బంగ్లా అల్లర్లు అక్కడ చోటు చేసుకుంటున్న అరాచకాల గురించి ఇరువురూ చర్చించినట్లు తెలిసింది. బంగ్లా ప్రధాని షేక్ హసీనా రాజీనామా తరువాతా అక్కడ వేగంగా మారుతున్న పరిణామాల మీద కూడా చర్చ సాగింది అని అంటున్నారు. అంతే కాదు దేశ సరిహద్దులలో రెట్టింపు భద్రతను ఏర్పాటు చేయడం అలాగే అవసరమైన చోట్ల బలగాలను మోహరించే విషయం మీద కూడా చర్చ సాగింది అని అంటున్నారు. ఇక బంగ్లా పరిణామాలు దిగజారిన క్రమంలో రెండు రోజుల క్రితమే బీఎస్ఎఫ్ చీఫ్ ని కేంద్రం మార్చిన నేపథ్యం ఉంది. మరో వైపు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కూడా బంగ్లాలో తాజాగా చోటు చేసుకున్న పరిణామాల మీద విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ తో మాట్లాడినట్లుగా తెలిసింది. ఇక బంగ్లాదేశ్ భారత్ ల మధ్య గత అయిదారు దశాబ్దాలుగా మంచి సంబంధాలు ఉన్నాయి. ఆర్థిక వాణిజ్య సంబంధాలు బలోపేతం అయ్యాయి. ఈ రెండు దేశాల మధ్య పలు అంశాలలో భాగస్వామ్యం అతి కీలకంగా ఉంటోంది. ఇక ద్వైపాక్షిక వాణిజ్యం విలువ చూస్తే %వి%14 బిలియన్లు ఉంటుంది. అదే విధంగా బంగ్లాదేశ్ భారతదేశం మధ్య ప్రతీ రోజూ చర్చలు వివిధ అంశాల మీద జరుగుతూనే ఉంటాయి. అవి ప్రధాని స్థాయి నుంచి మంత్రులు అధికారుల స్థాయిలో జరుగుతూ ఉంటాయి. రోడ్లు, జల మార్గాలు, ఆకాశ మార్గాల ద్వారా ఈ రెండు దేశాలు పూర్తి అనుసంధానంతో పనిచేస్తున్నాయి. అంతే కాదు బంగ్లాదేశ్ కి 1,160 ఎండబ్ల్యూ విద్యుత్ ని భారత్ బదిలీ చేసింది. రెండు దేశాలకూ జేవీ ఉన్నాయి. గంగా నది తెస్తా నది సహా అనేక నదీ జలాల ఒప్పందాలు ఉన్నాయి. ఉగ్రవాదం సరిహద్దుల నిర్వహణ రక్షణ రంగాలలఒ రెండు దేశాలు కలసి సంయుక్త ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. బంగ్లాదేశ్ లో అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భారత్ 8 బిలియన్ల అప్పు కూడా ఇచ్చి ఉంది. సార్క్, బింస్టెక్ బీబీఐన్ వంటి వేదికల ద్వారా పరస్పర సహకారాలు అందుకుంటూ భారత్ బంగ్లా దేశ్ ముందుకు అడుగులు వేస్తున్నాయి. ఇలా భారత్ కి బంగ్లా సరిహద్దులలో వ్యూహాత్మకమైన మిత్రుడిగా ఉంటోంది. భారత్ కి ఏమైనా ఊరటను ఇచ్చే దేశంగా ఉంది అంటే అది బంగ్లా అని చెప్పాలి. ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానిగా ప్రమాణం చేసిన కార్యక్రమానికి షేక్ హసీనా వచ్చిన సంగతి విధితమే. ఇల స్నేహపూర్వకంగా బంగ్లాతో భారత్ కొనసాగడం గిట్టని దేశాలూ ఉన్నాయి. చైనా బంగ్లాని తన వైపునకు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది.

## మళ్ళీ నాటి బాబును

ఇచ్చారు. అంగన్ వాడీ కేంద్రాల నుంచి దిగువ స్థాయి వ్యవస్థలలో ఫంక్షనింగ్ ఎలా ఉందో తాను తెలుసుకోవడానికే ఈ ఆకస్మిక తనిఖీలు అని చెప్పారు. అదే సమయంలో కలెక్టర్లు బాధ్యతగా పనిచేయాలని అన్నారు. బాగా పనిచేసిన కలెక్టర్లను మూడేళ్ళు కాదు ఆరేళ్ళు అయినా పనిచేసే చోట కొనసాగిస్తామని బాబు చెప్పారు. కలెటర్లు జాబ్ ఓరియెంటెడ్ గా కాకుండా వినూత్న ఆలోచనలు చేయాలని అప్డేట్ అవుతూ ఉండాలని ఆయన సూచించారు. ప్రజా కోణంలో పాలన జిల్లా స్థాయిలో కొనసాగించాలని ఆయన చెప్పారు. ఇక తాను గతంలో సీఎం గా ఉన్నపుడు అభివృద్ధి విషయంలో కొన్ని కీలక సంస్కరణలు తీసుకున్నాను అని చెప్పారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ తో ఆనాడు ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ పీ3తో భిన్నంగా ముందుకువెళ్ళామని విజయం సాధించామని చెప్పారు. ఇపుడు పీ 4 మోడల్ ని తీసుకున్నామని చంద్రబాబు ప్రకటించారు. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్ నర్ షిప్ పీ 4 మోడల్ తో ముందుకు వెళ్దామని ఆయన అన్నారు. దీని ద్వారా బాగా డబ్బున్న పది మంది దారిద్ర్య రేఖ దిగువన ఉన్న ఇరవై కుటుంబాలను ముందుకు తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు. ప్రతీ ఊరి నుంచి గొప్ప వారు ఎంతో మంది బయటకు వస్తున్నారని అదే సమయంలో ఆ ఊరిలో వారి సాటి మనుషులు ఇంకా పేదలుగా ఉండిపోతున్నారని బాబు గుర్తు చేశారు.

**అలా చేస్తే మళ్లీ అసెంబ్లీకి వెళ్లం: చంద్రబాబు**

ఏపీ సీఎంగా చంద్రబాబు పగ్గాలు చేపట్టిన తర్వాత అధికారులతో మమేకమవుతున్న సంగతి తెలిసిందే. పాలనపై పలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటూ దూసుకుపోతున్నారు. తాజాగా ఈరోజు సచివాలయంలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పాల్గొన్న చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై, ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని, ప్రజలను సంతృప్తి పరిచేలా పాలన చేయాలని సూచించారు. ప్రజా వేదిక కూల్చివేతతో ప్రభుత్వం పాలన మొదలుబెట్టిందని, ఆంధ్ర రాష్ట్ర బ్రాండ్ ను దెబ్బతీసిందని విమర్శించారు. ఐఏఎస్ అధికారుల మనోధైర్యాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని, గతంలో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆంధ్రా ఐఏఎస్ ఆఫీసర్లు జగన్ పాలనలో అపఖ్యాతి పాలయ్యారని గుర్తు చేసుకున్నారు. సీఎం, డిప్యూటీ సీఎంల పనితీరుతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారుల పనితీరును బట్టి కూడా ప్రభుత్వ పనితీరును ప్రజలు అంచనా వేస్తున్నారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి కలెక్టర్ల సదస్సు నాంది పలకాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వానికి వస్తున్న ఫిర్యాదుల్లో 50% భూ సమస్యలపైనే ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులున్నా సంపద సృష్టికి కొత్త విధానాలు, నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. ప్రజా ప్రతినిధులను గౌరవించాలని, ఎమ్మెల్యేలు ఏమైనా చెబితే వినాలని అన్నారు.

## ప్రజలు అందుకే మమ్మల్ని గెలిపించారు

అభిరుచులకు అను గుణంగా పనిచేసే ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్లు సహకరించాలని పిలుపు నిచ్చారు. గత ప్రభుత్వ పూర్తి స్థాయిలో వ్యవస్థలను ధ్వంసం చేసిందని, ఇప్పుడు వాటిని బతికించేందుకు, బలోపేతం చేసేందుకు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. బలమైన రాజ్యాంగాన్ని గత పాలకులు అన్ని విధాలుగా నిర్వీర్యం చేశారని పవన్ వ్యాఖ్యానించారు. ఐఏఎస్, ఐపీఎస్ వ్యవస్థను పూర్తి స్థాయిలో చిధ్రం చేశారని ఆరోపించారు. ఎవరినీ పనిచేయకుండా చేశారని, ఇటువంటి పరిస్థితుల్లో ఎంతో అనుభవజ్ఞుడైన సీఎం చంద్రబాబు అనుభవం, ఆయన చేసే దిశా నిర్ధేశం, సేవలు ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమని తెలిపారు. వారి అపార అనుభవాన్ని, పరిపాలనా విధానాన్ని, దక్షతను నేర్చుకునేందుకు తనతో పాటు మంత్రి వర్గం అంతా సిద్దంగా ఉందన్నారు. 2047 నాటికి భారత దేశం సూపర్ పవర్ కావాలనే లక్ష్యంలో భాగంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ ను నిర్వచించు కున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్లతో పాటు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పవన్ కోరా రు. రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయితీల్లో ఉపాధి హామీ పథకం అమలుపై పలు తీర్మానాలు చేస్తూ గ్రామ పంచాయితీలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో గ్రే వాటర్ మేనేజ్మెంట్ విధానం ద్వారా లిక్విడ్ వేస్టు మేనేజ్మెంట్ విధానాన్ని అధునాత పద్దతిలో నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

## జనసేనకు సవాలేనా..!

సత్యనారాయణకు స్థానికంగా ఉన్న పలుకుబడి వంటివి కూడా కలిసి వస్తాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన కుటుంబం మొత్తం ఓడిపోవడం కారణంగా ఏర్పడిన సానుభూతి కూడా ఆయనకు కలిసి వస్తుందని జగన్ భావిస్తున్నారు. ఇదిలా ఉంటే అసలు ఎమ్మెల్సీ ఎన్నిక రావడానికి కారణమైన జనసేన ఇప్పుడు ఏం చేస్తుందనేది ప్రశ్న. గతంలో వైసిపి ఎమ్మెల్సీగా ఉన్న వంశీకృష్ణ యాదవ్ జనసేనలోకి వెళ్ళి, ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఇప్పుడు ఈ స్థానాన్ని భర్తీ చేస్తున్నారు. సుమారు 3 సంవత్సరాల పాటు ఈ పదవి అనుభవించే అవకాశం ఉంది. అయితే ఈ సీటును పంచుకునే విషయంలో కూటమి వర్గాల మధ్య భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. జనసేన పార్టీ ఈ సీటును కోరుతున్నట్టు టిడిపి నాయకులు చెప్తున్నారు. కానీ విశాఖలో బలం పెంచుకోవాలంటే ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని వదిలిపెట్టుకోకూడదని టిడిపి నేతలు భావిస్తున్నారు. దీంతో ఈ రెండు పార్టీల మధ్య అంతర్గతంగా సీటు కోసం చిన్నపాటి యుద్ధమే జరుగుతుందని చెప్పాలి. ఇక ఎవరికి సీటు ఇచ్చినా స్థానిక సంస్థల కోటాలో గెలుపు గుర్రం ఎక్కడం అంత ఈజీ కాదనే అంటున్నారు. కార్పొరేషన్ లో వైసీపీకి బలమైన నాయకులు ఉండటం, అదేవిధంగా పార్టీ పూర్తిగా ఓడిపోయిన నేపథ్యంలో ఏర్పడిన సింపతీ వంటివి కూడా సత్యనారాయణకు పని చేస్తుందని ఒక లెక్క. ఇక, కూటమి నాయకుల విషయానికి వస్తే.. నేనంటే నేనే పోటీ చేస్తానని తెరమీదికి వస్తున్నారు. దీంతో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా మరొకరు అసంతృప్తితో ఉంటారనేది ఖాయం. మొత్తంగా చూస్తే వైసీపీలో ఉన్నంత జోష్ కూటమిలో కనిపించడం లేదు. పైగా జనసేనకి ఈ టికెట్‌ను గెలిపించుకుని తీరాల్సిన అవసరం కూడా ఏర్పడిందని స్థానికంగా చర్చ జరుగుతోంది. కానీ, ఇప్పటి వరకు పవన్ పట్టించుకోలేదు. తమ నాయకుడు వదిలేసిన సీటును దక్కించుకోవాలని క్షేత్రస్థాయిలో చర్చ సాగుతున్నా.. పార్టీ మాత్రం ఇంకా దృష్టి పెట్టలేదు. దీంతో ఏం చేస్తారో చూడాలి.

## 'వర్గీకరణ'.. మిత్రపక్షాల అసమ్మతి స్వరం

బీసీలు, ఎస్సీలు ఎదిగిన రాష్ట్రాలు బిహార్, ఉత్తరప్రదేశ్. ముఖ్యంగా బిహార్ లో రాం విలాస్ పాశ్వాన్ బలమైన దళిత నేతగా నిలిచారు. ఆయన నాలుగేళ్ల కిందట కన్నుమూశాక పార్టీలో ఒడిదొడుకులు ఎదురైనా.. గత ఏడాది రాంవిలాస్ కుమారుడు చిరాగ్ పాశ్వాన్ నిలదొక్కుకున్నారు. తాజాగా వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును ఆయన వ్యతిరేకిస్తున్నారు. ఈ పార్టీకి ఆరుగురు ఎంపీలున్నారు. చిరాగ్ కేంద్ర మంత్రి కూడా. ఆయన సారథ్యంలోని లోక్ జన్ శక్తి సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేసేందుకు సిద్ధం అవుతోంది. ఇది బిహార్ లో జేడీయూతో కలిసి అధికారం పంచుకుంటున్న బీజేపీకి ఇది ఇరుకునపెట్టే వ్యవహారమే. లోక్ జనశక్తికి బిహార్ లో ఫలితాలను తారుమారు చేసేంత బలం ఉంది. బిహార్ వంటి చోట 25 ఏళ్లుగా ఆ పార్టీ మనుగడ సాగిస్తున్నదంటేనే దాని బలాన్ని అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు సరిగ్గా అసెంబ్లీ ఎన్నికల ముంగిట లోక్ జన శక్తి సుప్రీం కోర్టు తీర్పును అంగీకరించడం లేదు. అంతేగాక బీజేపీ అభిప్రాయంతో సంబంధం లేకుండా సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయనున్నదని చెబుతున్నారు. బీజేపీ మౌనమే అర్ధంగీకారమా? దక్షిణాది కంటే ఉత్తరాదిన దళిత నేతలు, దళితులు ప్రభావవంతంగా ఉన్నారు. అందుకే వర్గీకరణపై బీజేపీ మౌనం దాల్చుతోంది. బిహార్, జార?ండ్, మహారాష్ట్రల్లో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలున్నాయి. దీంతో ఏం మాట్లాడితే ఏం ఇబ్బందో అని బీజేపీ నోరు మెదపడం లేదు. ఉత్తరాదిలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ లలో సుప్రీంకోర్టు తీర్పు ప్రభావం పడనుంది. అందుకనే బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి సైతం ఈ తీర్పును వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు బీజేపీ సుప్రీం తీర్పుపై ఇంతవరకు అధికారికంగా స్పందించకపోవడం గమనార్హం. ఓ వర్గం ఓట్లు కోల్పోతామనే ఉద్దేశంతో నోరు మెదపడం లేదు. రిజర్వేషన్లను తీసేస్తుందనే అపవాదును మూటగట్టుకున్న బీజేపీ.. వర్గీకరణపై నోరెత్తవద్దని రాష్ట్రాల నేతలను ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే, కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కూడా ఏమంతా భిన్నంగా లేదు. దక్షిణాది సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్యలు ఎస్సీ వర్గీకరణను స్వాగతించారు. ఉత్తరాది నేతలు మౌనంగా ఉన్నారు. అయితే, అక్కడ కాంగ్రె స్ చేతిలో ఉన్నది ఒక్కటే రాష్ట్రం (హిమాచల్) కాబట్టి మాట్లాడినా, మాట్లాడకపోయినా పట్టింపు రావడం లేదు.

## విశాఖలో చిన్న ఎన్నిక.. పెద్ద రచ్చ

ఇప్పుడు ఎక్కడ చూసినా దీని గురించే చర్చ జరుగుతున్నది. ఇంతకీ ఎన్నికలు ఏంటంటే.. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు! ఈ కమిటీలో మొత్తం పది స్థానాలు ఉన్నాయి. కార్పొరేషన్ మొత్తానికి ఈ స్టాండింగ్ కమిటీ అత్యంత కీలకం. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా.. నగరంలో ఎలాంటి నిర్మాణాలు జరగాలన్నా.. ఎలాంటి అభివృద్ధి సాగాలన్నా.. స్టాండింగ్ కమిటీ కీలకం. దీంతో స్టాండింగ్ కమిటీ పదవులను దక్కించుకునేందుకు అటు వైసీపీ ఇటు టిడిపి కూటమి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ పది మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను విశాఖపట్నం కార్పొరేషన్ పరిధిలోని 50 మంది కార్పొరేటర్లు ఎన్నుకోవాల్సి ఉంటుంది. అంటే కనీసం 50 మంది కార్పొరేటర్ల మద్దతు లేకపోతే ఈ పది స్టాండింగ్ కమిటీ సభ్యుల ను దక్కించుకోవడం కష్టంగా మారుతుంది. దీంతో అధికార టిడిపి కూటమి ప్రతిపక్ష వైసిపి కూడా తమ తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. గతంలో జరిగిన స్థానిక సంస్థలు ఎన్నికల్లో విశాఖపట్నం కార్పొరేషన్‌ను వైసీపీ దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్పొరేషన్ పరిధిలోని సుమారు 12 నుంచి 15 మంది కార్పొరేటర్లు కూటమి వైపుకు మొగ్గు చూపారు. అలానే వారు నేరుగా కండువా కప్పుకోక పోయినా.. వైసీపీతో మాత్రం ఉండటం లేదు. ఇక, మిగిలిన 42 నుంచి 45 మంది కార్పొరేటర్లు మాత్రం వైసిపి వైపే ఉన్నారు. దీంతో వీరిని తమ వైపు తెచ్చుకునేందుకు టిడిపి తెరచాటు ప్రయత్నాలు చేస్తుండగా తమకు దూరంగా ఉన్న 12 మంది నుంచి 15 మంది కార్పొరేటర్ లను తిరిగి తమవైపు తెచ్చుకునేందుకు వైసిపి ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రయత్నంలో ఫలించి వైసిపి కనుక స్టాండింగ్ కమిటీని తన వైపు మలుచుకోగలిగితే కార్పొరేషన్ లో తిరుగు ఉండదని చర్చ సాగుతోంది. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వానికి కూడా ఇదే సవాల్‌గా మారింది. అయితే గతంలో మాదిరిగా వైసీపీ తరఫున విజయసాయిరెడ్డి ఇప్పుడు విశాఖపట్నంలో లేకపోవడం, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జిగా వైవి సుబ్బారెడ్డి ఉండటంతో వైసీపీలో కొంత గందరగోళం అయితే నెలకొంది. ఈ నేపథ్యంలో జగనే స్వయంగా రంగంలోకి దిగుతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక టీడీపీ కూడా బలమైన ప్రయత్నం చేస్తోంది. దీంతో ఏం జరుగుతుందో చూడాలి.

## హైకోర్టులో పిటిషన్

తీసుకుందని ఇది తగదని జగన్ ఆ పిటిషన్ లో తెలిపారు. తనకు వ్యక్తిగత భద్రతను మరింత గా పెంచాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఇదిలా ఉంటే కాగా, జూన్ 3వ తేదీ నాటికి జగన్ కి ఉన్న పూర్తి భద్రతను ఇపుడు కూడా కొనసాగించాలని ఆ పిటిషన్ లో ఆయన తరఫున న్యాయవాదులు పేర్కొన్నారు. అంతే కాదు జగన్ కు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా సరిగా లేదని తెలిపారు. నిజానికి జగన్ విషయం చూస్తే ఆయన మాజీ సీఎం గా ఉన్నారు. ప్రతిపక్ష నేత హోదా అయితే లేదు. దాంతో ఆ హోదా ఉంటే పూర్తి భద్రత తో పాటు ప్రోటోకాల్ వంటివి ఉండేవి. ప్రతిపక్ష హోదా విషయంలోనూ జగన్ హైకోర్టుని ఆశ్రయించారు. దాని మీద విచారణ జరుగుతోంది. ఇపుడు జగన్ కొత్తగా తనకు భద్రత పెంచాలంటూ హైకోర్టు ముందుకు వచ్చారు. ఇదిలా ఉంటే జగన్ కు భద్రత తగ్గించారన్న వాదనలను పోలీసు శాఖ, రాష్ట్ర ప్రభుత్వం కొట్టిపారేస్తున్నాయి. అన్ని రకాలుగా చూసినా పూర్తి నిబంధన మేరకే జగన్ కు భద్రత కేటాయించామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.ప్రస్తుతానికి జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ కొనసాగుతుందని తెలిపాయి. అయితే జగన్ సీఎం గా ఉన్నపుడు ఆ హోదాలో కల్పించే అదనపు భద్రతనే ఇపుడు కుదించామని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. జగన్ కి ఇపుడు కూడా సీఎం హోదాలో కల్పించే భద్రత ఇవ్వాలంటే కుదరదని అంటున్నాయి. మరి ఈ పిటిషన్ మీద హైకోర్టు ఏ విధంగా ప్రభుత్వానికి ఆదేశాలు ఇస్తుంది అన్నది చూడాలి. హోదాతో సంబంధం లేకుండా చాలా సందర్భాల్లో ప్రాణ హాని ఉందని అంటే భద్రతను పెంచమని పేర్కొన్న ఉదంతాలు ఉన్నాయి. అయితే ప్రాణ హాని ఉందా లేదా అన్నది నిర్ధారించాల్సి ఉంటుంది. అదే విధంగా చూస్తే ఒక మాజీ సీఎం కి కల్పించే భద్రత విషయంలో నిబంధనలు ఏమిటి అన్నది కూడా చూస్తారని అంటున్నారు. మొత్తానికి జగన్ ప్రాణ హాని ఉందని చెప్పడం మాత్రం సంచలనంగా మారింది. ఏపీలో వైసీపీ అధికారం కోల్పోయిన తరువాత పార్టీ మొత్తం ఒక విధంగా నైరాశ్యంలో పడిపోయింది. ఇపుడు అధినేత తనకే ప్రాణ హాని అంటున్నారు.

## వాలంటీర్లకు శుభవార్త అందినట్లే ?

ప్రాణ హాని ఉన్న విషయాన్ని పరిశీలించకుండానే ప్రభుత్వం ఈ నిర్ణయం తప్పక అమలు చేస్తుందని ఆయన చెబుతూ ఒక శుభవార్తనే వినిపించారు. వాలంటీర్లు ఈ విషయంలో ఎలాంటి అపోహలూ పెట్టుకోనవసరం లేదని అన్నారు టీడీపీ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని అన్నారు. వాలంటీర్ల వ్యవస్థను ఎన్డీయే కూటమి ప్రభుత్వం రద్దు చేస్తుందని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన అన్నారు. వాలంటీర్లకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న దానిపైన కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు. తాము మేనిఫెస్టోలో ఏ అంశాలు అయితే పెట్టామో అవన్నీ తుచ తప్పకుండా అమలు చేసి తీరుతామని మంత్రి భరోసా ఇచ్చారు. అందువల్ల వాలంటీర్లు తమ భవిష్యత్తు విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు వాలంటీర్లని నిజానికి భయపెట్టి బెదర గొడుతున్నది వైసీపీయే అని ఆయన ఆరోపించారు వారిని గత ప్రభుత్వం పూర్తిగా రాజకీయాలకు వాడుకుందని ఆయన అన్నారు పైకి ప్రభుత్వ సేవలు అని చెప్పి వైసీపీ కోసం వినియోగించుకుని ఎన్నికల వేళ ఎటూ కాకుండా చేశారని ఆయన మండిపడ్డారు. వాలంటీర్ల సేవలను రెన్యూవల్ చేయకుండా గత ఏడాది కాలంగా దగా చేసింది వైసీపీ ప్రభుత్వమే అని మంత్రి ఆరోపించారు. ఇక ఎన్నికల వేళ తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం వాలంటీర్ల చేత బలవంతపు రాజీనామాలు చేయించి మోసం చేసింది వైసీపీయే అని ఆయన గుర్తు చేశారు. ఆనాడు చంద్రబాబు వాలంటీర్ల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని అనేక హామీలు ఇచ్చినా కూడా తప్పు దోవ పట్టించింది వైసీపీ నేతలే అని అన్నారు. అందువల్ల వాలంటీర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అంటున్నారు. అయితే వాలంటీర్లు కోరేది ఏంటి అంటే గత రెండు నెలలుగా తమకు వేతనాలు లేవని వాటిని రిలీజ్ చేయమని. అలాగే తమను తిరిగి విధులలోకి తీసుకోమని. ఈ విషయంలో స్పష్టమైన ప్రకటన రావాలని వారు కోరుతున్నారు. మరి మంత్రి అయితే అనేక సార్లు ఇప్పటికే వాలంటీర్ల విషయంలో హామీ ఇచ్చారు. కానీ కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన కోసమే వాలంటీర్లు ఎదురుచూస్తున్నారు అని అంటున్నారు.

## ప్రవాసులకు రేవంత్ ఆహ్వానం

అయిన సందర్భంలో తెలంగాణకు పెట్టుబడులతో రావాలంటూ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయనేమన్నారంటే.. రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలి. తెలంగాణ మీ జన్మభూమి. మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నాం. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో హైదరాబాద్ ను అత్యున్నత స్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం. హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు మీరందరూ కలిసి రావాలి. గత సంవత్సరం టీపీసీసీ అధ్యక్షుని హోదాలో అమెరికాకు వచ్చాను. పదేండ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను. మీ నైపుణ్యాలు, మీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారు. ఇకపై తెలంగాణకు మీ సేవలు అందించాలి. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్ తో పాటు , సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని మా ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది. ఇప్పటికే రైతులు, మహిళలు, యువకుల సంక్షేమం, అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీతో పాటు, ఇన్ పుట్ సబ్సిడీగా రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య పథకాలను అమలు చేస్తున్నాం. ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్తు ప్రణాళికలతో మా ప్రభుత్వం ముందుకు వెళుతుంది. మా పరిపాలనపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు తావు లేదు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించేలా మా ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకు వస్తుంది. నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి అందులో సమానమైన ప్రాధాన్యం ఇస్తాం. ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగింది. గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదన్నారు. వచ్చినా అది ఉండనే ఉండదన్నారు.

## ట్రంప్‌ను దాటేసిన కమలా

రాష్ట్రాల్లో వీరి మధ్య పోటీ తీవ్రంగా ఉందంటున్నారు. నవంబరు 5న అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో అభ్యర్థులు ఇద్దరు తమ అధిక్యతలను పెంచుకోవటానికి పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన పోల్ సర్వేలో ట్రంప్ కంటే కమలా హారిస్ ముందంజలో ఉన్నట్లుగా సీబీఎస్ న్యూస్ వెల్లడించింది. మరో రోజులో ఆమె తన రన్నింగ్ మేట్ (ఉపాధ్యక్ష పదవికి అభ్యర్థిని) ఎంపిక చేసుకోనున్నారు. ఇంతకూ కమలా హారిస్ మద్దతు పెరగటానికి.. ట్రంప్ అధిక్యత తగ్గటానికి కారణాల్ని విశ్లేషిస్తే.. కమలా మీద ట్రంప్ నోరు పారేసుకోవటమే కారణమంటున్నారు. బైడెన్ మీద ఏ రీతిలో అయితే దూకుడుగా విమర్శలు సంధించారో.. అదే తీరును కమలా మీదా పారేసుకోవటం ఆయనకు నెగిటివ్ గా మారిందంటున్నారు. ఇక.. కమలా హారిస్ కు మద్దతు పలుకుతున్న మాజీ దేశాధ్యక్షుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తాజాగా దేశ మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ తన మద్దతు తెలియజేశారు. ఈ విషయాన్ని ఆయన మనమడు జాసన్ మీడియాకు వెల్లడించారు. 1977-81 మధ్యలో అమెరికా అధ్యక్షుడిగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.

# ఎడిటర్ వాయిస్

## సామాజిక పిశాచి

'మనిషికి సంబంధించి మన వరకూ వచ్చే విశ్వసనీయ సమాచారాల్లో అతి తక్కువ వర్ణానికి సంబంధించినదే. ఇది కొంచెం కూడా మనిషి గురించి చెప్పదు' అంటారు నోబెల్ సాహిత్య పురస్కార గ్రహీత, నల్లజాతి ప్రజలపై శతాబ్దాల అణచివేత రూపాలను తన రచనల్లో చిత్రించిన రచయిత్రి టోనీ మారిసన్. గాంధీజీని నల్లజాతీయుడైన కారణం చేతనే రైల్లోనుంచి తోసేసిన ఘటన తెలిసిందే. వర్ణవివక్ష ఎంత అమానవీయమైనదో, మానవాభివృద్ధికి ఎంత ఆటంకమో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అనేక ఘటనలు రుజువు చేస్తున్నాయి. వర్ణ, కుల, లింగ వివక్ష లేని రంగం దాదాపుగా లేదనే చెప్పాలి. 17-18వ శతాబ్దంలో మొదలైన 'స్లేవ్ పెట్రోల్స్' కాలం నుంచి నల్లజాతీయులకు వ్యతిరేకంగా అమెరికా పోలీసులు అరాచకాలు కొనసాగుతున్నాయి. కాలం మారినా వెనుకటి సహజగుణాన్ని వదులుకోవడానికి అభిజాత్యం తోడైతే.. దాని రూపం అమానుషంగా వుంటుంది. అమెరికాలో వర్ణవివక్ష తీవ్రతపై అలెక్స్ హేలీ 'రూట్స్' (తెలుగులో 'ఏడు తరాలు') అనే నవల రాశారు. ఆఫ్రికా నుంచి తీసుకొచ్చిన నల్ల జాతీయులపై సాగించే దురాగతాలను, చిత్రహింసలను కళ్లకు కట్టినట్లు ఈ నవలలో రాస్తాడు. ఇప్పటికీ అమెరికాలో ఎక్కడోకచోట వర్ణవివక్ష ఘటనలు చేసుకుంటూనే వుంటాయి. 2020లో శ్వేతజాతి పోలీస్ అధికారి కిరాతక దాడిలో జార్జ్‌ఫ్లాయిడ్ అనే నల్లజాతీయుడు చనిపోయిన సంగతి తెలిసిందే. చిప్స్ ప్యాకెట్ దొంగిలించాడని ఎనిమిదేళ్ల నల్లజాతి బాలుడి పట్ల అమెరికా పోలీసుల అమానుషత్వమూ వివాదాస్పదమైంది. టెన్నిస్‌లో ఒక తెల్ల మహిళపై గెలిచిన సెరెనా విలియమ్స్‌ను మగవాడని నిందించారు. రన్నింగ్‌లో ఒక తెల్ల మహిళపై గెలిచిన కాస్టర్ సెమెన్యాను కూడా మగవాడని నిందించారు. పారిస్ ఒలింపిక్స్ బాక్సింగ్‌లో ఒక తెల్ల మహిళపై గెలిచిన ఇమేన్ ఖెలీఫ్‌నూ మగవాడని నిందిస్తున్నారు. 'విద్య, క్రీడలు తమ హక్కు అని, ఆఫ్ఘనిస్తాన్ అమ్మాయిల కోసం ఇక్కడకి వచ్చాను' అంటూ మహిళల పట్ల తాలిబన్ల అణచివేత చర్యలపై స్ప్రింటర్ కిమియా యూసోఫీ ఒలింపిక్స్ వేదికగా నిరసన తెలిపారు. 'బాల్యంలో, పెరిగి పెద్దవుతున్న దశలో నేనూ రేసిజాన్ని ఎదుర్కొన్నా' అంటూ భారతీయ మూలాలున్న బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ ఓ సందర్భంలో చెబుతాడు. తాజాగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీలో వున్న కమలా హారిస్‌ను 'భారతీయురాలా? నల్లజాతీయురాలా?' అంటూ హారిస్ ప్రత్యర్థి, అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ తన జాత్యాహంకారాన్ని ప్రదర్శిస్తూ%ా% కమలా హారిస్ ఫ్యామిలీ ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. 'జాతి వివక్ష అనేది ప్రపంచాన్ని పట్టి పీడిస్తోన్న సామాజిక పిశాచి' అంటాడు వెస్టిండీస్ క్రికెట్ మాజీ కెప్టెన్ డారెన్ స్యామీ. అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లోనే కాదు.. భారత్‌లోనూ వర్ణవివక్ష, కుల, లింగ వివక్ష కాల సర్పంలా ఒకదానికొకటి పెనవేసుకొని వున్నాయి. లింగ సమానత్వంలో భారత్ 129వ స్థానంలో వుందని డబ్ల్యుఇఎఫ్ ఇటీవల వెల్లడించింది. దేశంలో జాతి వివక్ష కూడా తక్కువేమీ లేదు. యుపి లో ముస్లిం బాలుడిని చెప్పుతో కొట్టాలంటూ ఒక టీచర్ విద్యార్థులను ప్రోత్సహించిన ఘటన తెలిసిందే. 'మాలో జాతి వివక్ష వుంటే, దక్షిణ భారతీయులతో కలిసి ఎందుకు జీవిస్తాం' అంటూ ఆర్‌ఎస్‌ఎస్‌కి చెందిన తరుణ్ విజయ్ వ్యాఖ్యానిస్తే.. 'ఒక నేరపూరిత చర్యను జాత్యహంకారంగా తప్పుగా పేర్కొంటున్నారు' అని తరుణ్ వ్యాఖ్యలను బిజెపి ప్రభుత్వం మొరటుగా సమర్థించింది అంటారు కాలమిస్ట్ ఆకార్ పటేల్ ఒక వ్యాసంలో. 'వాళ్ళు మీ అమ్మని హింసించినప్పుడు ఒక మొక్కను నాటు/ మీ నాన్నను హింసించినప్పుడు కూడా ఒక మొక్కను నాటు/ మీ తమ్ముడు, చెల్లెళ్లను హింసించినప్పుడు కూడా మొక్కలనే నాటుతూ పో/ అంతే కాదు, మీ నాయకులను, ప్రేమికులను చంపినప్పుడు కూడా మొక్కల్ని నాటు/ కానీ, వాళ్ళు నువ్వు నాటిన మొక్కలనే హింసించి, అడవినే నరికేయాలని చూసినప్పుడు మాత్రం/ వాళ్ళే తిరిగి మరొక యుద్ధానికి పూనుకున్నట్లే/ మనల్ని వాళ్ళతో యుద్ధానికి సన్నద్ధం చేసినట్లే' అంటారు



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పార్లమెంటు ప్రమాణాలపై బిజెపి వేటు

**ఎన్‌డిఎ భాగస్వాములలో ఒకరిద్దరు తప్ప ఇతరులు ఈ వ్యవహారంలో పాల్గొనలేదుగాని వద్దని చెప్పే ప్రయత్నం కూడా చేసింది లేదు. పైగా వీలు చిక్కితే కేంద్రాన్ని, మోడీని పొగిడే ప్రయత్నం చేశారు. ఏతావాతా లోక్‌సభ సమావేశాలు మొత్తం రసాభాసగా మారాయి. దీనికి తగినట్టే చివర రోజుల్లో నూతన పార్లమెంటు భవనం లీకవడం, మరో రోజు నిజంగానే బురద నీరు కూడా రావడం ఆసక్తి కలిగించే పరిణామం. ఆర్భాటంగా కట్టిన నూతన భవనంలో ఇదెలా జరిగిందనే సమీక్ష లేకపోగా కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన విషాదాన్ని కూడా రాజకీయ వివాదంగా మార్చి విషం కక్కే ప్రయత్నం వెగటు పుట్టించింది. తన విమర్శలు తట్టుకోలేక ఇ.డి తో దాడులు చేయించాలని పథకాలు వేస్తున్నట్టు తెలిసిందని రాహుల్ గాంధీ చివరి రోజున వెల్లడించడంతో ఇది కక్ష సాధింపు పర్వంలోకి ప్రవేశించింది.**



మోడీ పాలనలో దేశం చక్రవ్యూహం (పద్మవ్యూహం)లో చిక్కుకుందని మధ్యతరగతి ఆశలను నిర్మలా సీతారామన్ వమ్ము చేశారని రాహుల్ సోదాహరణంగా ప్రసంగించారు. మోడీ, అమిత్‌షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ అనే ఆరుగురు మాత్రమే దేశాన్ని ఏలుతున్నారని ఆయన పేర్కొన్నారు. అంబానీ అదానీల పేరు ప్రస్తావించడంపై స్పీకర్ అభ్యంతరం పెట్టగా ఎ1 ఎ2 అంటానని రాహుల్ చమత్కారం చేశారు! బడ్జెట్ ప్రక్రియ మొదలైన రోజున హల్వా చేయడం పరిపాటి. కాగా ఈ కార్యక్రమంలో దిగువ కులాల వారెవరూ లేరని కూడా ఆయన ఆరోపించారు. స్పీకర్‌తో సహా అనేక అభ్యంతరాలు చెబుతున్నా అడ్డు తగులుతున్నా రాహుల్ వెనక్కు తగ్గకుండా ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ చక్రవ్యూహం అనే మాట, ఆయన లేవనెత్తిన ఇతర అంశాలు ప్రజలను విస్తారంగా ఆకర్షించాయి. సరిగ్గా ఈ కారణం వల్లనే అవి పాలక పక్షానికి కంటగింపుగానూ మారాయి. నిజానికి ఆయన మాట్లాడుతున్నప్పుడే ఆర్థిక మంత్రి రెండు చేతులతో మొహాన్ని కప్పుకోవడం ద్వారా తన వ్యతిరేకతను, అపహాస్యాన్ని ప్రదర్శించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సహా పలువురు మధ్యలో అభ్యంతరాలు చెప్పే ప్రయత్నం చేశారు. వీటన్నిటినీ తట్టుకుంటూనే ఆయన అనుకున్న విధంగానే ప్రసంగాన్ని కొనసాగించగలి గారు. దాంతో ఆ తర్వాత తమ వంతు వచ్చినప్పుడు బిజెపి సభ్యులు కనీస విలువలు పాటించకుండా దండయాత్ర చేశారు. రాజకీయంగా సభలో గతంలో ఎవరూ ఉపయోగించని మాటలదాడి చేశారు.

రాహుల్ వెనకబడిన కులాల గురించి, జనగణనకు నిరాకరించడం ద్వారా వారికి అన్యాయం చేయడం గురించి మాట్లాడారు. కేంద్రమంత్రిగా వుండి నోటి జాఢ్యంతో ఈసారి మాజీగా మిగిలిన అనురాగ్ ఠాకూర్ అధినేత మెప్పు కోసం దీన్ని దాడికి లక్ష్యంగా చేసుకున్నారు. ఆ క్రమంలో తనను తానే మర్చిపోయి ఇష్టానుసారం నోరు పారేసుకున్నారు. తన కులమే తెలియని వారు హిందువులా అంటూ ఆక్షేపించారు. రాహుల్ తాత ఫిరోజ్ గాంధీ, నానమ్మ ఇందిరా గాంధీ, తల్లి సోనియాల నేపథ్యాలనూ ప్రశ్నించారు. దీంతో సభలో తీవ్ర నిరసన వ్యక్తమైంది. మీరు కులం పేరుతో నన్ను అవమానించవచ్చు. కానీ నేను కింది వర్గాల కోసం పోరాడుతూనే వుంటానని రాహుల్ బదులిచ్చారు. అయినా తర్వాత ఇతర బిజెపి నేతలు కూడా అనురాగ్ ఠాకూర్‌కు వంత పాడారు. ఇక పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా ఇదే వాదన చేస్తూ కాంగ్రెస్ కులం పేరుతో దేశాన్ని విభజించాలని కుట్ర పన్నుతున్నదనీ, అఖిలేష్ యాదవ్ కూడా వత్తాసునిచ్చారని ఆరోపించారు. వీధుల్లోంచి పార్లమెంటు లోకి హింసను తీసుకొచ్చే పథకం పన్నారన్నారు. ఇదే కోవలో ఇంకా చాలా మంది మంత్రులు ఎంపీలు సభలోనూ బయట వ్యాఖ్యలలోనూ కూడా కులాల గురించి మాట్లాడితే తప్పేంటని ఎదురు దాడి చేశారు. ఇక్కడ సమస్య ఒక కుటుంబం గురించో వ్యక్తి గురించో కాదు. మత రాజకీయాలతో దేశంలో అసహన వాతావరణం సృష్టించిన పాలక పార్టీ కులగణనను వ్యతిరేకించడం కోసం కులం రచ్చ చేయడమే ఇక్కడ విపరీతం.

**మోడీ వత్తాసు, కంగనా పైత్యం :** దీనిపై మీడియాలోనూ రాజకీయ వర్గాలలోనూ తీవ్ర నిరసన విమర్శలు వచ్చాక కూడా కళ్లు తెరవకపోగా బిజెపి అగ్ర నాయకత్వమే అనురాగ్ ఠాకూర్‌కు అండగా నిలిచింది. స్వయంగా ప్రధాని మోడీ ఆయన ప్రసంగాన్ని ఆకాశానికెత్తారు. ప్రత్యర్థుల వాదనలను తిప్పికొట్టడం కోసం ఎలామాట్లాడాలో తెలియాలంటే అనురాగ్ ప్రసంగాన్ని పూర్తిగా ఆలకించాలని ఆదేశించారు. ఇక్కడో కొసమెరుపు. సభా ప్రమాణాలకు విరుద్ధంగా వుందని అనురాగ్ ఠాకూర్ ప్రసంగంలో వాక్యాలను స్పీకర్ ఓం బిర్లా తొలగించారు. కానీ మోడీ ఎక్స్‌లో ఆయన పూర్తి ప్రసంగాన్ని పొందుపరుస్తూ దాన్ని చదవాలని సలహా ఇచ్చారు. గతంలో వచ్చిన రూలింగ్‌లు, తీర్పుల ప్రకారం ఒకసారి సభ రికార్డుల నుంచి తొలగించిన భాగాలను ప్రచురించడం ప్రసారం చేయడం తప్పు. శిక్షార్హం. అందుకే ప్రతిపక్షాలు ప్రధానిపై సభా హక్కుల నోటీసు ఇవ్వాల్సి వచ్చింది. నిజానికి గతంలోనూ స్మృతి ఇరానీ వంటి వారి విషయంలో దుబారా మాటలను అడ్డుకోకపోగా మరింత రెచ్చగొట్టడం చూశాం, ఆ కోవకే చెందిన నటి, నూతన సభ్యురాలు కంగనా రనౌత్ మరో అడుగు ముందుకేసి రాహుల్‌పై వ్యక్తిగత దాడికి దిగారు.

**కేరళపై దాడి :** రాష్ట్రాలలో ప్రకృతి వైపరీత్యాల మీద కూడా ఇదే విధంగా దిగజారి మాట్లాడటంలో బిజెపి కొత్త రికార్డు సృష్టించింది. కేరళలోని వయనాడ్‌లో భయంకర స్థాయిలో కొండచరియలు విరిగిపడి మూడు వందల మంది దాకా మరణిస్తే బిజెపి సర్కారు నెంబర్ 2, హోం మంత్రి అమిత్ షా కు అక్కడ రాజకీయమే ముఖ్యమైంది. కొద్ది మాటలు సంతాపంతో మాట్లాడి ఆ వెంటనే పినరయి విజయన్ ప్రభుత్వంపై దాడి ప్రారంభించారు. కేంద్రం ముందస్తు అనేక హెచ్చరికలు పంపినా రాష్ట్రం స్పందించలేదని నింద వేశారు. తాము ప్రకృతి ఉత్పాతాల రక్షణ దళాలను పంపించామన్నారు. కానీ అవతలి వైపున మాట్లాడిన ముఖ్యమంత్రి విజయన్ ఇవన్నీ అవాస్తవాలని సోదాహరణంగా తేల్చేశారు. సాదాసీదా హెచ్చరికలు తప్ప అసాధారణ నష్టం జరగబోతుందన్న స్థాయిలో ఒక్కటి కూడా రాలేదన్నారు. కొండచరియలు విరిగి ముప్పు వాటిల్లాకే తీవ్ర హెచ్చరిక సంకేతాలు వచ్చాయని వాటి వివరాలను కూడా పొందుపర్చారు (ఆ వివరాలు మీడియాలో వచ్చాయి). దళాలను కూడా తమ అభ్యర్థనపై పంపారే గానీ కేంద్రం చొరవతో కాదని వెల్లడించారు. అయితే ఈ సమయంలో సహాయక చర్యలు ముఖ్యం తప్ప రాజకీయ వివాదాలు సాగించాలనుకోవడం లేదని విజయన్ హుందాగా ప్రకటించారు. కోవిడ్ సమయంలో కేరళ ఆదర్శంగా స్పందించందని మోడీతో సహా దేశమంతా అభినందించడం ఇక్కడ గుర్తుకు వస్తుంది. ఈ కాలంలో పరిస్థితి ఎలా మారిందో ఈ ఒక్క ఉదాహరణతో స్పష్టమవుతుంది.

**హక్కుల తీర్మానాలు :** పార్లమెంటు నూతన భవనం లీకేజీ ఘటనలో ఇందుకు పూర్తి భిన్నంగా కేంద్రం వ్యవహరించడం ఆసక్తికరం. న్యూ విస్తా పేరిట హడావుడిగా ఏకపక్షంగా నూతన పార్లమెంటు భవనాలు నిర్మించి మోడీనే వ్యక్తిగతంగా ప్రారంభించడం రాష్ట్రపతిని కూడా ఆహ్వానించకపోవడం తీవ్ర విమర్శకు కారణమైంది. ఇంతలోనే ఆ భవనాలు లీకేజీ కావడం ఎవరైనా ఊహించగలరా? అదేం సమస్య కానట్టు డోమ్ గ్లాసులు అతుకు పెట్టడానికి వాడిన పదార్థంవల్ల లీకేజి జరిగిందని సరిపెడుతున్నారు. ఏదైనా ముందుగా పసిగట్టలేదు కదా? తగు జాగ్రత్తలు తీసుకోలేదు కదా? దీన్ని సమర్థించుకోలేక సతమతమవుతుండగానే పార్లమెంటు ప్రాంగణంలోకి వర్షపు నీరు భారీ ఎత్తున పారడం మొదలెట్టింది. కేరళ చాలా చిన్న రాష్ట్రం. జనసాంద్రత అత్యధికం. భిన్న ప్రకృతి నేపథ్యాలు, పర్యావరణ పరిస్థితులు. పేదరికం. అలాంటి చోట అనూహ్యమైన స్థాయిలో వర్షం, కుంభవృష్టితో కొండ చరియలు విరిగిపడితే రాష్ట్ర ప్రభుత్వ మహాపరాధమట. దేశ రాజధానిలో పూర్తిగా తమ కనుసన్నలలో నిన్న మొన్న కట్టిన పార్లమెంటు సౌధంలో నీళ్లు పారితే బాధ్యత లేదట. ద్వంద్వ ప్రమాణాలకు ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది? బాధిత రాష్ట్రాన్ని ఆదుకునే బదులు బండలు మరో రెండు వేసే మోడీత్వ వ్యూహాలను ఏమంటాం? లోక్‌సభతో పాటు రాజ్యసభలోనూ ఇదే విధమైన విద్దూరాలు చాలా జరిగాయి. స్వయంగా చైర్మన్‌గా దాన్ని నిర్వహించే ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ఆరెస్సెస్ దేశభక్తి కీర్తనలు ఆలపించడం, అయినదానికి కానిదానికి ప్రతిపక్షాలపై దాడి చేయడం అందులో భాగమే. హోం మంత్రి అమిత్ షా కేరళ ప్రమాదంపై సభను తప్పు దోవ పట్టించే సమాచారం ఇచ్చినందుకు వామపక్ష ఎంపీలు రాజ్యసభ చైర్మన్‌కు హక్కుల నోటీసు ఇచ్చారు. ఎల్ 1 మోడీకి ఎల్ 2 అమిత్ షాకు కూడా హక్కుల నోటీసు ఇవ్వవలసిన పరిస్థితి గమనిస్తే పార్లమెంటు తీరు ఒక్క దెబ్బతో తెలిసిపోతుంది. తెలుగు ఎంపీలు మాత్రం వీటిని పెద్దగా పట్టించుకోకుండా ప్రాంతీయ పార్టీలుగా తమ వివాదాల్లోనే మునిగి తేలడం కొసమెరుపు.

## హెల్త్ వాయిస్

### ఎప్పుడూ బలహీనంగా అనిపిస్తుందా? ఈ 3 విటమిన్ల లోపమే కారణమట..!



శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం, నిద్ర, అలవాట్లు బాగుండాలి. అయితే ఇవన్నీ చక్కగా పాటిస్తున్నా సరే బలహీనత ఫీలవుతూ ఉంటారు. ఏ చిన్న పని చేసినా అలసట అనుభూతి చెందడం, ఒళ్లంతా నొప్పులుగా అనిపించడం, ఏ పని చేయాలన్నా ఆసక్తి లేకపోవడం, బాగా నీరసంగా ఉందని కంప్లైంట్ చేయడం చేస్తుంటారు. అయితే ఇది కేవలం మూడు రకాల విటమిన్లు లోపించడం వల్ల ఎదురయ్యే సమస్య అని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

**విటమిన్-డి :** విటమిన్-డి అనేది సూర్యరశ్మి శరీరానికి అందడం ద్వారా శరీరంలో తయారవుతుంది. విటమిన్-డి లోపిస్తే రోజంతా బలహీనంగా, అలసటగా అనిపిస్తుంది. వర్షాకాలంలో విటమిన్-డి లోపం వచ్చే అవకాశాలు ఎక్కువ. అదే విధంగా ఎక్కువగా ఇంట్లోనే ఉండేవారు, ఇల్లు దాటి బయటకు రానివారు, సూర్యరశ్మికి, బయటి వాతావరణానికి దూరంగా ఉండేవారు విటమిన్-డి లోపానికి ఎక్కువగా గురి అవుతారు. ఈ విటమిన్-డి లోపాన్ని అధిగమించడానికి పుట్టగొడుగులు, పండ్లు, ఆకుపచ్చ కూరగాయలు, పాలు, గుడ్లు, చేపలు తీసుకోవాలి.

**విటమిన్-బి12 :** శరీరంలో నాడీ వ్యవస్థకు చాలా ముఖ్యమైనది. ఇది లోపిస్తే నరాల సమస్యలు వస్తాయి. ఇది లోపిస్తే శరీరం ఎప్పుడూ అలసట అనుభూతి చెందుతూ ఉంటుంది. విటమిన్-బి12 లోపాన్ని అధిగమించడానికి గుడ్లు, చేపలు, మాంసం, పాలు, గింజలు మొదలైనవి తీసుకోవాలి.

**విటమిన్-సి :** విటమిన్-సి లోపిస్తే ఎప్పుడూ నిద్ర మత్తుగా అనిపిస్తుంది. అంతేకాదు ఎక్కువగా నిద్రపోతారు. కండరాలలో నొప్పి, అలసట ఎక్కువగా ఉంటుంది. విటమిన్-సి ఆధారిత పండ్లు, కూరగాయలు బాగా తీసుకోవాలి. ముఖ్యంగా జామ, నారింజ, బ్రోకలీ బాగా తినాలి.

## యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహేంద్ర



సోషల్ మీడియాలో తరచూ వైరల్ అయ్యే కార్పొరేట్ దిగ్గజం ఆనంద్ మహేంద్ర. తెలంగాణ ప్రభుత్వం అత్యున్నత గౌరవం కల్పించింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర పేరును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. న్యూయార్క్‌లో ఎన్నారైల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... యువతలో నైపుణ్యతను పెంపొందించడం కోసం తమ ప్రభుత్వం కొత్త యూనివర్సిటీని తీసుకువచ్చిందన్నారు. ఇది పీపీపీ మోడల్‌లో ఉంటుందన్నారు. ఈ యూనివర్సిటీకి చైర్మన్‌గా ఉండాలని తాను ఆనంద్ మహేంద్రకు విజ్ఞప్తి చేశానన్నారు. ఆయన రెండు రోజుల్లో స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఈ నెల 1న ముచ్చర్లలో స్కిల్స్ యూనివర్సిటీకి సీఎం శంకుస్థాపన చేశారు. పెట్టుబడుల సమీకరణ కోసమే ఈ రోజు న్యూయార్క్ పర్యటనకు వచ్చానన్నారు. హైదరాబాద్ నగరానికి ప్రపంచస్థాయి ఐటీ సంస్థలు వచ్చాయన్నారు. అధికారంలో టీడీపీ ఉన్నా, కాంగ్రెస్ ఉన్నా, మరో పార్టీ ఉన్నా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచించి ముందుకు సాగుతున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషల్ ఎయిర్ పోర్ట్, హైటెక్ సిటీ నిర్మించామన్నారు. 159 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వస్తేనే ఇంత అభివృద్ధి జరిగిందంటే... ఈరోజు 250 కిలో మీటర్లతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు.

## భక్తి వాయిస్

# శ్రీ లక్ష్మీప్రవేశానికి స్వర్ణ సూత్రాలు ?

శ్రీ లక్ష్మీ అమ్మవారి కటాక్షం తప్పకుండా కావాలని కోరుకునేవారు సరళమైన ఉపాయాలను, మార్గాలను అనుసరించి లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవచ్చు. పూజా విధానాన్ని అనుసరించే ముందు, శరీర శుభ్రతను పాటించినట్టు, మానసిక పవిత్రతను కూడా ఆచరించాలి.

"మంత్రతీర్థే ద్విజే దేవె దైవజ్ఞే భైషజెగురౌ
యద్భశే భావనా యస్య సిద్ధర్భవతి తాదృశీ ఎఎ
అంటే మంత్రం, తీర్థం, బ్రాహ్మణుడు, దేవత, జ్యోతిష్కుడు, ఔషధము గురువుల పవిత్రతను కూడా ఆచరించాలి. ఎందుకంటే ...

"మంత్రతీర్థే ద్విజే దేవె దైవజ్ఞే భైషజెగురౌ
యద్భశే భావనా యస్య సిద్ధర్భవతి తాదృశీ
అంటే మంత్రం, తీర్థం, బ్రాహ్మణుడు, దేవత, జ్యోతిష్కుడు, ఔషధము మరియు గురువుల యందు ఎలాంటి భావాన్ని మనం ఆపాదిస్తామో అలాంటి సిద్ధినే పొందుతాము "యద్భావత్ తద్భవతి" అన్నమాట. శ్రీకృష్ణభగవానుడు కూడా అలాంటి భావననే 'గీత'లో ప్రకటించి ఉన్నాడు. "యే యథామా ప్రపద్యంతే తాంస్తదైవ భజామ్యహమ్ " అంటే ఎవరు నన్ను ఏ విధంగా భజిస్తారో అలాంటి ఫలాన్నే నేను అందిస్తాను అని అర్థం. సాధనకు ముందు కావలసిన సామాగ్రిని సిద్ధం చేసుకోవాలి. మనం ఇళ్లలో చాలా పనుల్లో కూర్చోటానికి పీటల్ని ఉపయోగిస్తాము. మీరు స్వయంగా కూర్చునే ఆసనం గురించి ప్రత్యేకంగా తెలుసుకోవాలి. భూమికి కొద్దిగా ఎత్తుగా ఉండటానికి వీలుగా ఆసనం ఎందుకు తయారుచేసుకుంటారో మీకు తెలుసా? జపం చేసుకునే మీలోంచి ఊర్జా (శక్తి) జనిస్తుంది. మీ శరీరం భూమికి దగ్గరగా ఉండటం చేత ఆ ఊర్జా అర్థింగ్ ద్వారా భూమిలోకి వెళ్ళిపోతుంది. ఆ శక్తి కక్షీయాన్ని ఆపటానికి ఆసనం ప్రయోగిస్తారు. పద్మాసనం వల్ల బొటనవ్రేలిని భూమిని తాకకుండా ఎత్తులో ఉంచుతారు. ఆసనం రంగు ఎలా వుండాలో నిర్ణయించుకోవడానికి ముందు ఆ సాధన ఎటువంటిదోనన్న దాన్ని బట్టి వుంటుంది. లక్ష్మీ, ఐశ్వర్యం, ధనసంబంధ ప్రయోగాలైతే - పసుపు ఆసనాన్ని తయారు చేసుకోవాలి. సాత్వికమైన సాధనాలకు, కుశాణువుతో తయారైన ఆసనం మంచిది. ఎరుపు, పసుపురంగు దారాన్ని సిద్ధం చేసుకోవాలి. లక్ష్మీ సంబంధమైన పూజా ప్రయోగానికి పసుపురంగు నూలు వస్త్రాలను ధరించాలి. పైన శాలువా కప్పుకోవాలి. అక్షతలను సిద్ధం చేసుకోవాలి. సాధన చేసేటప్పుడు ఎటువైపు ముఖం పెట్టాలన్న సందేహం కలుగుతుంది. ప్రత్యేకమైన



దిశానిర్దేశం లభించని ఎడల మీరు పశ్చిమాభిముఖంగా కూర్చుని సాధన సాగించాలి. సాధనను బట్టి కొన్ని చిహ్నాలను సూచిస్తారు. ఆ చిహ్నాలు షట్ కోణం, అప దశమని, స్వస్తిక్ అని ఉంటాయి. భౌతిక సమృద్ధిని సూచించే శ్రీయంత్రం, దక్షిణామూర్తి శంఖం, పాదరస శివలింగం, పాదరస లక్ష్మీ, పాదరస వినాయకుడు మొదలైన వాటిని స్థాపించి సాధన చేసేయోగం అందరికీ లేకపోవచ్చు. దిగులు పడకండి. దిగువ కొన్ని మార్గాలను పేదవారు అనుసరించి సాధనం చేసుకోవచ్చు. దీపావళి రోజు అఖండమైన రావిచెట్టు ఆకును త్రుంచుకుని రావాలి. ఆ ఆకును తమ పూజాస్థానంలో గానీ, పవిత్రమైన పరిశుభ్రమైన చోటులో ఉండాలి. తరువాత వచ్చే శనివారం రోజున ఒక క్రొత్త రావి ఆకును త్రుంచుకుని రావాలి. పాత ఆకుని పెట్టిన చోటులో దీన్ని కూడా ఉంచాలి. ప్రతి శనివారం ఇలాగే చేస్తూ పోవాలి. గమనిస్తూ ఉండండి, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. లక్ష్మీకటాక్షం కలిగాక సాధన ఆపుచేసుకోవచ్చు. అమావాస్య నుండి మొదలుపెట్టి ఎన్ని శనివారాలు చేసుకోవాలని సంకల్పం చేసుకుంటారో, ఆ విధంగా సాధన కొనసాగించండి. ప్రాతః కాలం లేవగానే ఎవరినీ చూడకండి. కళ్ళు మూసుకునే మీ అరచేతుల్ని కళ్ళదగ్గరికి తెచ్చుకుని చూడండి. ముఖం మీద రెండు అరచేతుల్ని త్రిప్పుకోండి. భోజనానికి తయారుచేసే మొదటి రొట్టె లేదా ఎవరూ ముట్టుకోని కొద్ది అన్నాన్ని ఆవుకు తినిపించండి. శనివారం రోజు గోధుమల్ని పిండి పట్టించే నియమం పెట్టుకోండి. ఆ పిండిలో పదవభాగం నల్ల శెనగలు కలపండి. (చిన్న సైజు శెనగలు) మీ ఇంట్లో చీమలు ఉంటాయి కదా వాటికి చెక్కర కలిపినా పిండిని వేసి తినిపించండి. మీ ఇంట్లో గోడలకు లేదా పూజాగృహంలో ఉన్న చిత్రాలకు కుంకుమ, చందనం, పుష్పాలు అలంకృతం చేయండి. ప్రాతః కాలం ఇల్లు శుభ్రం చేయకుండా టిఫిన్ తినకండి. సంధ్యాసమయంలో ఇల్లు శుభ్రం చేసే కార్యక్రమాలు చేయకండి. సంధ్యా సమయానికి పూర్వమే దీపాన్ని వెలిగించాలి. విద్యుత్ దీపాలుకాదు, ఇంటి సౌభాగ్యవతులు ప్రసన్నవదనంతో దేవీ-దేవతలకు ధూప, దీప, హారతి ఇవ్వండి. ఏ పని కోసమైనా ఇంటి నుండి బయటికి వెళ్ళే ముందు, ఇంటికి చీపురుతో శుభ్రం చేసుకోవాలి. పరగడుపున కార్యార్థం బయటికి వెళ్ళకూడదు. కనీసం ఒక చెంచాడు తీయని పెరుగుని నోటిలో వేసుకునైనా వెళ్ళండి. శుభం జరుగుతుంది. గురువారం రోజు ఏ మహిళనైనా ఇలిచి మంగళకరమైనది ఏదైనా ఒకటి దానం చేయండి. దీన్ని క్రమబద్ధం చేసుకోండి. తెల్లని వస్తువులు దానం చేస్తే లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ధన సంబంధమైన కార్యాలన్నిటికీ సోమవారం, బుధవారాలకు ప్రాధాన్యత ఇవ్వండి. ఆర్థిక పనులమీద బయటికి వెళ్ళేముందు లక్ష్మీ సంబంధమైన యంత్రాలను, తాంత్రిక వస్తువులను, శ్రీగణేశుడిని దర్శనం తప్పకుండా చేసుకుని బయట కాలు పెట్టండి. పుష్పదానం చేసి, అందులోని ఓ పువ్వును జేబులో వేసుకుని వెళ్ళండి, లేదా తమ దగ్గర ఉంచుకోండి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం/ ఆగస్టు/6/2024

04

www.viswam voice.com


# భరత్ రామ్ నిన్ను 72వేల మంది ఛీ కొట్టారు... అయినా నీకు..?

**2019లోనే 28 వేల మంది తిరస్కరించారు**
**ఇంకా నీలో మార్పు రాకపోతే ఎలా..?**
**అధికారం ఉందికదాని రెచ్చిపోయావు**
**మా ఆదిరెడ్డి వ్యాపార సంస్థలపై రైడింగ్ చేయించావు**
**ఇప్పుడు మళ్లీ లేనిపోని ఆరోపణలు చేస్తున్నావు**
**ప్రవర్తన...మాట తీరు మార్చుకో...**
**లేకపోతే తగిన గుణపాఠం చెబుతాం**
**మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు**

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలోనే ఉన్నట్టు ఆయన మాటలను బట్టి తమకు అనిపిస్తోందని తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా అన్నారు. ఇటీవల మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ మీడియా సమావేశంలో ఆదిరెడ్డి కుటుంబాన్ని ఉద్దేశించి పలు వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలను బుడ్డిగ రాధా, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, నగర బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి తదితరులతో కలిసి సోమవారం ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖండిరచారు. ఈ సందర్భంగా బుడ్డిగ రాధా మాట్లాడుతూ భరత్ రామ్‌లో ఇంకా మార్పు రాలేదన్నారు. అధికారంలో ఉండగా... అలాగే ఎన్నికల సమయంలో కూడా వ్యాపారస్తులకు అవకాశం ఇవ్వకండి.. చీటీల వ్యాపారం, ఫైనాన్స్ వ్యాపారం చేసే వారికి అవకాశం ఇవ్వద్దు నాలాంటోడికి అవకాశం ఇవ్వండి అంటూ భరత్ రామ్ అన్నాడని, అలాగే 2019 ఎన్నికల్లో అతనిలాగే మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు కూడా అదే పనిగా చీటీల వ్యాపారులు... అధిక వడ్డీలు... అవినీతి పరులని ఊదరగొట్టాడని చివరకు ఆ ఇద్దరినీ ప్రజలు తిరస్కరించారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 72 వేల మంది భరత్ ను ఛీ కోట్టినా... ఇంకా చీటీల వ్యాపారం గురించే మాట్లాడుతున్నాడన్నారు. రెవెన్యూ ఇంటిలిజెన్స్ శాఖ ద్వారా ఆదిరెడ్డి కుటుంబానికి చెందిన చిట్స్ సంస్థపై రైడ్ చేయించి ఇబ్బందులకు గురి చేశాడని, అదే చిట్ ఫండ్స్ వ్యాపారం ఉన్న చల్లా శంకర్రావు ఇంటికి గుర్రం గౌతమ్ అనే వ్యక్తికి పంపించి పార్టీ మారాలని ఒత్తిడి చేశారని , ఆయన వారి బెదిరింపులకు లోంగ కుండా పార్టీ మారకుండా అలాగే ఉండిపోయారని గుర్తు చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు బావ చలుమూరి శ్రీనివాస్‌ను కూడా వేధింపులకు గురి చేశారన్నారు. వారి చిట్ ఫండ్స్ సంస్థలపై కూడా రైడిరగ్ చేయించారని గుర్తు చేశారు. వారిపై దాడి చేసేందుకు అతను పంపిన రెవెన్యూ ఇంటిలిజెన్స్ అధికారులే ఎన్నికల్కొ కూటిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే వాసు వద్దకు వచ్చి ఆనాడు భరత్ రామ్ తీసుకువచ్చిన ఒత్తిడి కారణంగా రైడ్ చేయాల్సి వచ్చిందని చెప్పారని తెలిపారు. చివరకు భరత్ రామ్ ఇబ్బందులు పెట్టించిన వారిలో ఒకరు ఎమ్మెల్యే, ఇంకోకరు ఆర్యాపురం బ్యాంకు చ్కెర్మన్ కాగా అతనేమో మాజీ అయ్యి ప్రజలకు కనిపించకుండా కూర్చున్నాడని ఎద్దేవా చేశారు. భరత్ రామ్ నగరాన్ని సర్వ నాశనం చేసేశాడని మండిపడ్డారు. గోదావరి గట్టున ఉన్న వాల్వ్ పాడ్కెపోవడానికి కారణం అతను కాదా అని ప్రశ్నించారు. అధికారంలో ఉండగా దానిని అసలు ఎందుకు పట్టించుకోలేదని, అతను పుట్టి పెరిగింది ఆ ప్రాంతంలోనే కదా... దాని గురించి కనీసం అవగాహన ఉందా భరత్ రామ్.. అని ప్రశ్నించారు.



కూటమి అధికారంలోకి రాగానే ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు నగరం పట్ల అవగాహన ఉంది కనుక నగర పాలక సంస్థ అధికారులతో మాట్లాడి ఆ ఛానెల్‌ను ఓపెన్ చేయించి మరమ్మతులు చేయించడం వల్ల ఆ ప్రాంతంలో ప్రస్తుతం వర్షం కురిస్తే ఎక్కువగా సేపు నీరు నిలిచిపోకుండా ఉంటోందన్నారు. భరత్ రామ్ కేవలం అతని వ్యాపారులు పెంచుకునేందుకు, మార్గాని ఎస్టేట్‌లో వ్యాపారం చేసుకునేందుకే నగరంలో ఉన్న సుబ్రహ్మణ్య మైదానం, ఆర్ట్స్ కళాశాల తదితర గ్రౌండ్లన్నీ కూడా పాడుచేసేశాడని ఆరోపించారు. ఆవ భూముల్లో జరిగిన అవినీతిపై హౌస్ కమిటీ వేయడం జరుగుతోందని, త్వరలోనే సీఐడీ విచారణ కూడా జరుగుతుందని, అతని అవినీతి చిట్టా ఒక్కోక్కటిగా బయటకు తీస్తున్నామని హెచ్చరించారు. దాస్యం ప్రసాద్ మాట్లాడుతూ అధికారంలో లేకపోయినా... అలాగే ప్రజా ప్రతినిధి కాకపోయినా గన్ మెన్లు కావాలని జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి అడగడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. అతని అంత ప్రమాదం ఏం ముంచుకొస్తుందో అర్థం కావడం లేదన్నారు. అతనికి ఏద్కెనా బాధ ఉంటే వారి నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి వద్ద వేడుకోవాలని, భయం ఉంటే అది అతని ప్రవర్తన బట్టే ఉంటుందని, ఎందుకంటే వారి పార్టీ వారే అతన్ని తన్నేట్టు ఉన్నారన్నారు. అతని మార్గాని ఎస్టేట్‌లోనే ఎగ్జిబిషన్ నిర్వహించేలా అధికారులపై ఒత్తిడి చేశాడని, ఎగ్జిబిషన్ నిర్వహించుకునేందుకు సబ్ కలెక్టర్... ఇతర శాఖల నుంచి ఎవరైనా అనుమతులు తెచ్చుకుంటే అధికారులను బెదిరించి ఆ అనుమతులను బలవంతంగా క్యాన్సిల్ చేయించిన విషయం నిజం కాదంటావా.. భతర్ రామ్ అంటూ ప్రశ్నించారు. అతని స్వార్థం వల్ల ఒక ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఎన్ని లక్షలు కోల్పోయాడని వాపోయారు. ఇసుక దొబ్బేశారంటూ ఇప్పుడు ఆరోపణలు చేసే బదులు ఆ సమయంలో అడ్డుకోకుండా గాడిదలు కాసావా లేక నిద్రపోయావా అంటూ భరత్ రామ్‌కు చురకలంటించారు. ఇసుక విషయంలో అవినీతి చేసింది భరత్ రామ్ అనుచరులేనని, అందుకే నోరు మెదపలేదన్నారు. ఆ పార్టీలో ఉన్న వారు ఈ పార్టీలోకి వచ్చి అవినీతి చేస్తున్నారని గ్రహించే అధికారులతో మాట్లాడి కేసులు కట్టించి వాహనాలు కూడా సీజ్ చేయించడం జరిగిందన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాల చక్రవర్తి భరత్ రామ్ బెదిరించి ఒత్తిడి చేసి మాజీ కార్పొరేటర్లను తీసుకెళ్లడం జరిగిందని, టీడీపీ నుంచి వైకాపా చేరిన వారిలో ఒక్కరైనా అతని వద్ద లేరని, అతనికీ, వైకాపాకు దండం అని పార్టీకి రాజీనామా కూడా చేసేశారని తెలిపారు. మాజీ కార్పొరేటర్ కొయ్యల రమణను వారి ఇంటి దగ్గర ఒక పోలీసు అధికారి బలవంతంగా జీపులో ఎక్కించుకుని భరత్ రామ్ పార్టీ కార్యాలయం దగ్గరకు రప్పించుకోగా ఎలాంటి బెదిరింపులకు గురి కాకుండా ఆయన అలాగే ఉండిపోయారన్నారు. నీచాతి నీచమైన బ్లాక్ మైల్ రాజకీయాలు చేశారు కాబట్టే ప్రజలు 2024 ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఆర్యాపురం బ్యాంక్ డ్కెరెక్టర్ బుడ్డిగ రవి మాట్లాడుతూ భరత్ రామ్‌ను అతని నాయకత్వాన్ని నగర ప్రజలు తిరస్కరించారన్నారు. ఇటీవల జరిగిన ఆర్యాపురం అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో వైకాపా నుంచి ఒక ప్యానెల్ పోటీ చేస్తే ఆ ప్యానెల్ ఫ్లెక్స్‌ల్లో కానీ... కరపత్రాల్లో కానీ కనీసం అతని ఫొటో లేదంటే అతన్ని ఎంతగా తిరస్కరిస్తున్నారో ఈ పాటికే అర్థమై ఉంటుందన్నారు. ఆర్యాపురం బ్యాంకులో రూ. కోటి 70 లక్షలు అవినీతి జరిగిందని ఆరోపించారు. దానిపై కూడా విచారణ చేయిస్తున్నామన్నారు. భరత్ రామ్ ప్రోత్సాహంతోనే అక్కడ అవినీతి జరిగిందని, ఈ విషయంలో సీఈఓ పాత్ర కూడా ఉందని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటీవల తాము విజయం సాధించిన తరువాత అచ్చెన్నాయుడిని కలిసేందుకు వెళ్లగా ఈ విషయాన్ని ఆయన దృష్టిలో పెట్టడం జరిగిందన్నారు. సీఈఓ అలాగే అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరూ కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. దాని కారణమైన భరత్ రామ్ కూడా బాధ్యత వహించాలని హెచ్చరించారు. మీడియా సమావేశంలో నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు కరగాని వేణు, మళ్ల వెంకటరాజు, షేక్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.


## వాహనాలకు, వాహనదారులకు
# రికార్డులు కలిగి ఉండాలి

**సౌత్ జోన్ డి.ఎస్.పి అంబికా ప్రసాద్ సూచిన**
**హాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహణ**
**ఆల్కట్ గార్డెన్స్, ఐ ఎల్ టి డి జంక్షన్లో వాహనాలు తనిఖీలు**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సౌత్ జోన్ పరిధిలో పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు.ఈ తనిఖిల్లో సుమారు 50 వాహనాలు సరైన ప్రభుత్వ రికార్డులు లేనట్లుగా గుర్తించారు.నెంబర్ ప్లేట్లు లేకపోవడం, సిసి రికార్డులు ,డ్రైవింగ్ లైసెన్స్ లు లేనివిగా గుర్తించారు. వాహనాలను నడుపుతున్న మైనర్లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా సౌత్ జోన్ డిఎస్పి అంబికా ప్రసాద్ వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పని సరిగా ఉండాలి అని సూచించారు.ఈ వాహన తనిఖీల్లో 2వ టౌన్ సీ.ఐ వై శ్రీనివాసు, ఎస్సైలు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మణి కుమార్ పెంటగట్ల సేవలకు శ్రీకాళహస్తిలో
# ఘన సన్మానం



**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కోండ గుంటూరు గ్రామానికి చెందిన సామాజిక స్వచ్ఛంద సంస్థ మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్ పెంటగట్ల మణికుమార్ ను ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకాళహస్తిలో అరుదైన గౌరవం దక్కింది. ఆదివారం నాడు శ్రీకాళహస్తికి చెందిన యువతరం సేవా సమితి వారి పదవ వార్షికోత్సవం సందర్భంగా రెండు రాష్ట్రల స్వచ్ఛంద సంస్థలను ఆహ్వానించి ఆత్మీయంగా సన్మానిం చారు. అందులో భాగంగా నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తున మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్ పెంటగట్ల మణికుమార్ ను ఎంపిక చేసిన యువతరం సంస్థ ప్రతినిధులు మెమోంటో అందించి, శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానిం చారు. సత్కారం పొందిన మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్ పెంటగట్ల మణికుమార్ యువతరం సంస్థ వారికి ధన్యవాదములు తెలిపారు.

## సెప్టెంబర్ 13,14,15 తేదీల్లో
# హౌామ్ ఎక్స్ పో

**క్రెడాయ్ రాజమహేంద్రవరం కార్యవర్గం వెల్లడి**




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇల్లు కట్టుకోడానికి, అపార్ట్ మెంట్ కొనుక్కోడానికి అందుబాటులో అన్ని వివరాలు ఉండేలా హౌామ్ ఎక్స్ పో నిర్వహిస్తున్నట్లు క్రెడాయ్ రాజమహేంద్రవరం కార్యవర్గం వెల్లడించింది. స్థానిక జె.ఎన్ రోడ్డులోని చెరుకూరి వీర్రాజు, సుబ్బలక్ష్మి కన్వేషన్ సెంటర్ లో సెప్టెంబర్ 13,14,15తేదీల్లో మూడు రోజులపాటు హౌామ్ ఎక్స్ పో నిర్వహిస్తున్నట్లు తెల్పింది. స్థానిక ప్రెస్ క్లబ్ లో క్రెడాయ్ రాజమహేంద్రవరం చాప్టర్ గౌరవ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, చైర్మన్ సూరవరపు శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ మన్యం ఫణికుమార్, జనరల్ సెక్రటరీ చల్లా మురళి, జాయింట్ సెక్రటరీ వేలుమూరి భీమశంకరరావు సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గడిచిన పాతికేళ్లుగా క్రెడాయ్ పనిచేస్తోందని, దేశవ్యాప్తంగా చాప్టర్ లు కల్గిఉన్నాయని చెప్పారు. రాజమహేంద్రవరం క్రెడాయ్ లో 94మంది సభ్యులున్నారని, అందరూ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. కొత్తగా ఇల్లు కట్టుకోవాలని, అపార్ట్ మెంట్ కొనుక్కోవాలని అనుకునేవాళ్ళకోసం ప్రతి రెండేళ్ళకొకసారి హౌామ్ ఎక్స్ పో నిర్వహిస్తున్నామని, ఇప్పటికే నాలు ఎక్స్ పో లు నిర్వహించగా మంచి స్పందన వచ్చిందని గుర్తుచేశారు. అదే విధంగా ఈసారి కూడా నిర్వహిస్తున్నామని రోజుకి 20వేలమంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నా మని తెలిపారు. ఎక్స్ పో లో బిల్డర్స్, ఆర్కిటెక్ట్స్, డైజనర్స్, ఇలా అన్ని విభాగాలు అందుబాటులో ఉంటాయని, గంటగంటకు లక్కీ డీప్ నిర్వహిస్తామని చెప్పారు. మాజీ అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, రామకృష్ణ, సుమంత్, శేఖర్, పూడి శ్రీనివాసరావు, అజయ్, రవిప్రసాద్, హరి, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనపార్టీ 500 పైగా క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయించిన విజ్జన శివ



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ అధినాయకులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలు మేరకు జనసేన పార్టీ అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్రియాశీలక సభ్యత్వ మహా యజ్ఞం లో నాలుగో విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియలో 500 మంది పైగా సభ్యత్వ నమోదు చేయించిన ఘనత రాజమండ్రి రూరల్ నియోజకవర్గం జనసేన నాయకులు విజ్జన శివకు దక్కింది.ఈ సంధర్భంగా పలువురు జిల్లా జనసేన నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు
# చారిత్రాత్మకమైనది

**డీవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టేరాజు**



**నిడదవోలు, విశ్వంవాయిస్ న్యూస్ :** ధర్మాసనం ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పుతో దేశంలో ఎస్సీ రిజర్వేషన్లు అమల్లో సరికొత్త అధ్యయనం మొదలవుతుందని మూడు దశాబ్దాలు మాదిగల ఆకాంక్ష నెరవేరింది అని దళిత వర్గాలు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు అన్నారు ఆదివారం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పుపై హర్షణ వ్యక్తం చేస్తూ నిడదవోలు పట్టణంలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి వరకు ఎస్సీలను ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించాలని చేసిన పోరాట ఫలితంగానే నేడు అత్యున్నత ధర్మాసనం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ నేతృత్వంలో ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు ఎస్సీ ఎస్టీల జీవితాలకు సరికొత్త వెలుగులు ఇచ్చిందని ఇందుకోసం పోరాటం చేస్తున్న నాయకులకు అసువులు బాసిన అమరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని అన్నారు సుప్రీంకోర్టు తీర్పు రావడానికి సాంకేతికంగా ఉన్న అడ్డంకులు రాకుండా చిత్తశుద్ధితో కృషి చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి వెంకయ్య నాయుడుకి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఆంధ్రప్రదేశ్లో ఎస్సీలకు విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాలలో దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందించిన ఘనత నారా చంద్రబాబునాయుడు గారికి దక్కుతుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. వర్గీకరణ విజయోత్సవ కేక్ కట్ చేసి అనంతరం మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎర్ర నాగమల్లేశ్వరరావు, లక్కవరపు రాజేష్, గడ్డం రవీంద్రబాబు, మారుగుడి సురేష్, కోడి సుజ్ఞాన్ కుమార్, వసంతాడ రాజు, బైపే రాజేశ్వరరావు, ముప్పిడి వెంకట్రావు, నీకూరి ప్రవీణ్, గాలింకి రాము, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.బి.సి.డి వర్గీకరణకు
# సుప్రీంకోర్టు తీర్పుకు కృతజ్ఞతలు

**కొండగుంటూరు గ్రామంలో దండోరా నాయకులు డప్పులు,నినాదాలతో భారీ ప్రదర్శన**



**కొండగుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎస్టీ,ఎస్సి ఏ.బి.సి.డి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టులో తీర్పును ప్రకటించిన నేపథ్యంలో వర్గీకరణ చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలు వేసులు భాటు కల్పించినందుకు ఈ కృషి కి కారకులైన ఉద్యమ నేత అణగారిన వర్గాల ఆశాజ్యోతి 30 ఏళ్ల నాటినుంచి పట్టువదలని విక్రమార్కుడిలా పోరాడిన ఉద్యమస్ఫూర్తి ప్రధాత, మరో నవయువ అంబేద్కర్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ, కూటమి అధినాయకులు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ,సిఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలుపుతూ విరి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసి కొండగుంటూరు గ్రామంలో ఫ్లెక్సీలు డబ్బులు నినాదాలతో భారీ ఊరేగింపు ర్యాలీ నీ కూటమి నేతలు, ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహించారు. ఈ ర్యాలీలో టీడీపి వార్డ్ మెంబర్,ఎమ్మార్పీఎస్, ఏపీ ఎమ్మార్పీఎస్, ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తోటి పీఎంపీకీ చేయూత



**గోకవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** గోకవరం మండలం కొత్తపల్లి గ్రామ పీఎంపీ సీనియర్ సభ్యులు పీఎమ్ దాస్ బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్న విషయం తెలుసుకుని కమ్యూనిటీ పారా మెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) తూర్పు గోదావరి జిల్లా కోశాధికారి పీ చిన్ని అధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎమ్ నాగేశ్వరరావు సారధ్యంలో కొత్తపల్లి లో పీఎమ్ దాస్ కి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందంజిల్లా ట్రెజరర్ పీ.చిన్ని చేతుల మీదుగా 27,500/-(ఇరవై ఏడువేల అయిదు వందల రూపాయలు) ఆర్థిక సహకారం చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ పల్లెలో ప్రాధమికంగా ప్రధమ చికిత్సలందించే పీఎంపీలకు సంఘం అనేది వృత్తి పరిరక్షణకు ఒక భరోస అందించడమే కాకుండా వ్యక్తిగతంగా కూడా సహాయ సహకారాలు అందించుటకు సభ్యులు ఐకమత్యమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వై పవన్ కుమార్,సహాయ కార్యదర్శి గంటి వెంకటేష్,పఠాన్ వలీ,గంటి బూరిబాబు తదితరులు పాల్గొన్నారు. పీ చిన్ని ఈవిధంగా సహాయ సహకారాలు అందించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# పాచి పోయిన లడ్డు ఎవరు తీసుకున్నారో పవన్ కళ్యాణ్ చెప్పాలి

**అసెంబ్లీ కి అవినీతి పరులను - పార్లమెంట్ కు దద్దమ్మలను పంపిన చంద్రబాబు పార్టీ చరిత్రలో నిలిచిపోతుంది.**

**ప్రత్యేక హెూదా పై చంద్రబాబు పట్టు బిగించాలి**

**బీహార్ పాలకులను చూసి ఆంధ్ర పాలకులు బుద్ధి తెచ్చుకోవాలి.**

**ప్రత్యేక హెూదా పై నీళ్లు చల్లే కథనాలు వ్రాయటం జర్నలిజం అవ్వదు.**

**- మేడా శ్రీనివాస్ , విమర్శ,**



రాజమహేంద్రవరం ,విశ్వం వాయిస్ న్యూస్:కే జి బేసిన్ సంపద పై చంద్రబాబు సర్కార్ మోడీ సర్కార్ ను నిలధీయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ డిమాండ్ చేసారు.చంద్రబాబు పార్టీ నుండి అసెంబ్లీకి అవినీతి పరులను , పార్లమెంట్ కు దద్దమ్మలను పంపిన చరిత్ర చంద్రబాబు కూటమిదే నని, అసెంబ్లీ లో ప్రజా సమస్యలు ప్రస్తావన లేకుండానే ఇచ్చిన హామీలకు రిక్త హాస్థాలు చూపిస్తున్నారని , ఎప్పుడు అప్పులు పుట్టించాలి. పాలనను మమా అనిపించుకోవాలి అన్నట్టుగా అసెంబ్లీని నడపటం అవమాన కరమని , ఆంధ్రప్రదేశ్ రోడ్లు అస్త వ్యస్తంగా వున్నాయని, కనీస వసతులు , మౌలిక సదుపాయాలు ఊసే లేదని , రాష్ట్రంలో నకిలీ నిత్యావసర సరుకులు విస్తృతంగా ప్రభలు తున్నాయని , ప్రజల ఆరోగ్యాలకు పెను ముప్పు వాటిల్లుతుందని , మెరుగైన పారిశుధ్యం , శుభ్రమైన త్రాగునీరు , పౌష్టిక ఆహారం కొరత విపరీతంగా రాష్ట్ర ప్రజలను పట్టి పీడుస్తున్నాయని , ఎన్నికల ముందు ఒక రకమైన ప్రగల్భాలు, అనంతరం ఒట్టి మాటలు, గాలి మాటలుతో రాజకీయ కాలక్షేపం చేయటం ప్రజల దురదృష్టం అని, చంద్రబాబు కూటమి పార్లమెంట్ సభ్యులైతే మోడీ ని చూసి బాంచన్ అనటం తప్ప రాష్ట్ర ప్రయోజనాలు , ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన విభజన హామీలు , ప్రత్యేక హెూదా , ఇతర బకాయిలు కోసం ప్రశ్నించిన దాఖలాలు లేవని , ఇదే విధంగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కొనసాగినా, పార్లమెంట్ సభ్యులు చతుర రాజకీయాలు చేసినా చంద్రబాబు కూటమి చరిత్ర హీనులుగా చరిత్రలో నిలిచి పోతారని ఆయన ఏద్దేవా చేసారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు చంద్రబాబు కూటమికి మంచి మెండెట్ ఇచ్చారని , పైగా మోడీ సర్కార్ కు దేశ వ్యాప్తంగా వ్యతిరేకత వుందని, మోడీ సర్కార్ అత్యంత బలహీనంగా వుందని , ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వాల్సిన ప్రత్యేక హెూదా, విభజన హామీలను, ఇతర బకాయిలను మోడీ సర్కార్ నుండి ముక్కు పిండి రాబెట్టాలని, మోడీ సర్కార్ కుట్ర పూరితంగా చంద్రబాబు కు బారి రుణాలు ఇస్తు ఆంధ్రప్రదేశ్ ప్రజల నెత్తిపై గుది బండను పెడుతున్నారని , ఆంధ్రులను వెనులుబాటు ఉంటే గుజరాత్ కార్పొరేట్ శక్తులను దాటి పోతారనే అక్కసుతో మోడీ సర్కార్ ఆంధ్రుల అభివృద్ధిని తొక్కి పెడుతుందని, సొంత ప్రయోజనాల కోసం, వ్యక్తి గత లాభాపేక్ష కోసం చంద్రబాబు కూటమి అధికార దుర్వినియోగ చర్యలకు పునుకుంటూ రాష్ట్ర అభివృద్ధి ని పరాయి అవసరాలకు తాకట్టు పెడుతున్నారని , ప్రస్తుతం మోడీ సర్కార్ అత్యంత బలహీనంగా వుందని , ఈ పరిస్తుతుల్లో ప్రత్యేక హెూదా, విభజన హామీలు, మనకు రావలసిన ఇతర బకాయిల కోసం పట్టు బడితే ఖచ్చితంగా ప్రత్యేక హెూదా, విభజన హామీలను సాధించుకుంటామని , తద్వారా ఆంధ్రుల ఆత్మ గౌరవ ప్రతీక విజయ కేతనం ఎగుర వేస్తుందని , ఇప్పుడు మోడీ సర్కార్ పై చంద్రబాబు కూటమి ఆంధ్రుల ప్రయోజనాల కోసం పట్టు బిగించాలని , చంద్రబాబు మౌనం , బలహీనత ఆంధ్రుల భవిష్యత్ కు శాపంగా మారకూడదని , చట్ట బద్ధమైన హామీ లేకపోయినప్పటికి బీహార్ నేతలు మోడీ సర్కార్ పై ప్రత్యేక హెూదా కోసం పెద్ద స్థాయిలో ఒత్తిడి తెస్తున్నారని , ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా, విభజన హామీలు చట్టభద్దమైనవి అని గమనించకుండా మోడీ సర్కార్ కు భజన చేస్తున్నారని , చంద్రబాబు కూటమి బీహార్ పాలకులను చూసి జ్ఞానోదయం చేసుకోవాలని ,ఆంధ్రప్రదేశ్ నుండి అసెంబ్లీ, పార్లమెంట్ లో రాష్ట్ర అభిమానంతో వున్న పాలకులు, నేతలు ఆంధ్ర రాష్ట్రం నుండి లేక పోయారని ఆయన వాపోయారు.సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ కాసా రాజు , డి వి ఆర్ మూర్తి , సిమ్మా దుర్గారావు , దూడ్డే సురేష్, వాడపల్లి జ్యోతిష్ ,వాడపల్లి జ్యోతిష్ , దూడ్డే త్రినాద్, సుంకర వెంకట భాస్కర రంగారావు , కారుమూరి యుగంధర్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా, అనసూరి శ్రీనివాసరావు, అనసూరి లక్ష్మి , లంక వీర వెంకట సత్యనారాయణ , బత్తెన శివన్నారాయణ , మేడిచర్ల శ్రీనివాసరావు , అడపా శేషగిరి , మాసా అన్నపూర్ణ, మాసా నూకరాజు , మాసా ఇందిర , మాసా చిన్నారి, గెద్దాడ సుందరి, నాగూరి దుర్గ, నాగూరి బాను మాసా సుభద్ర, మాసా అన్నపూర్ణ, మాసా అజయ్ , దండా శ్రీనివాస్ ,సమ్మంగి శివ ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

## సినీ అభిమానుల మధ్య సందడి చేసిన యావరేజ్ స్టూడెంట్ నాని చిత్ర బృందం



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: శ్రీ నీలకంఠం మహాదేవ ఎంటర్టైన్మెంట్ నిర్మాణ సంస్థ సారధ్యంలో రాజమండ్రి కి చెందిన పవన్ కుమార్ కొత్తూరి నటించి, దర్శకత్వం వహించిన యావరేజ్ స్టూడెంట్ నాని చిత్రం యూనిట్ రాజమండ్రిలో శనివారం సందడి చేసింది. స్థానిక శివ జ్యోతి థియేటర్లో ప్రదర్శితమవుతున్న యావరేజ్ స్టూడెంట్ నాని చిత్ర ప్రదర్శనను యూనిట్ బృందం అభిమానుల మధ్య తిలకించింది. ఈ సందర్భంగా నటుడు, చిత్ర దర్శకుడు పవన్ కుమార్ కొత్తూరి మాట్లాడుతూ, యూత్ ఎంటర్టైన్మెంట్ గా తెరకెక్కించిన ఈ చిత్రం అన్ని వర్గాల వారిని ముఖ్యంగా యూత్ ను అలరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ చిత్రాన్ని గోదావరి నది, కడియం పూల మొక్కల నర్సరీల అందాల మధ్య చిత్రీకరించినట్లు తెలిపారు. హీరోయిన్ లు సారా , బిశాల్ గోయల్ లు మాట్లాడుతూ తాము పోషించిన పాత్రలు ఎంతో ఎంటర్టైన్మెంట్ తో కథతో ముడిపడి ఉంటాయని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి పాత్రలు లభిస్తాయని అభిలాషించారు. ఈ చిత్రాన్ని యూత్ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ చిత్రానికి నిర్మాతలు పవన్ కుమార్ కొత్తూరి తో పాటు బిశాల్ గోయల్, సంగీతం కార్తీక్ కొడకండ్ల, ఫైట్స్ నందు , కొరియోగ్రఫీ రాజు పాడే తదితర సాంకేతిక బృందం సహకారం అందించారు.

## శ్రావణం.. శుభకరం

అన్నవరం: శుభకార్యాలకు దివ్యమైనదిగా చెప్పే శ్రావణ మాసం సోమవారం నుంచి ప్రారంభమవుతోంది. దీంతో భక్తవరదుడైన సత్యదేవుడు వెలసిన రత్నగిరిపై సందడి మొదలైంది. వైశాఖ మాసంలో అంటే మే నెలలో సత్యదేవుని వార్షిక కల్యాణ మహెూత్సవాల తరువాత జూన్, జూలై నెలలు అంటే జ్యేష్టం, ఆషాఢ మాసాల్లో రత్నగిరిపై పెద్దగా స్వామివారి ఉత్సవాలు, వేడుకలేవీ జరగవు. దీనికి తోడు ఈ ఏడాది వైశాఖం, జ్యేష్ఠ మాసాల్లో వరుసగా మూఢం వచ్చింది. అనంతరం ఆషాఢం కావడంతో వరుసగా మూడు నెలల పాటు శుభకార్యాలకు సెలవు ఇచ్చారు. శ్రావణ మాసం వస్తూండటంతో మళ్లీ వివిధ శుభ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. సత్యదేవుని ఆవిర్భావ దినోత్సవంతో పాటు అనేక శుభకార్యాలకు ఈ మాసం నెలవు కానుంది.నేటి నుంచి స్వామివారి ఆవిర్భావ వేడుకలసత్యదేవుని 134వ ఆవిర్భావ దినోత్సవం (సత్య విదియ) సోమవారం ఘనంగా ప్రారంభమవున్నాయి. దీనికి రత్నగిరిపై ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. ఉదయం 9 గంటలకు సత్య విదియ వేడుకలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ సందర్భంగా గణపతి పూజ, మండపారాధన, జపాలు, హెూమాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలు నిర్వహించే 40 మంది రుత్విక్కులు, ఇతర వైదిక సిబ్బందికి దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ కె.రామచంద్ర మోహన్ దీక్షా వస్త్రాలు అందజేస్తారు. అనివేటి మండపంలో సోమవారం సాయంత్రం ఆయుష్య హెూమానికి అంకురార్పణ చేస్తారు. స్వామివారి జన్మ నక్షత్రం మఖ, స్వామివారి 134వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెల్లవారుజామున రెండు గంటలకు స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ఘనంగా నిర్వహిస్తారు. అనంతరం నూతన పట్టు వస్త్రాలతో సత్యదేవుడు, అమ్మవారిని అలంకరించి, ఉదయం ఏడు గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఉదయం 10 గంటలకు ఆలయ ప్రాంగణంలో రథంపై సత్యదేవుని ఊరేగింపు కార్యక్రమం, 11 గంటలకు ఆయుష్య హెూమం పూర్ణాహుతి నిర్వహిస్తారు. అనంతరం పండిత సత్కారంలో భాగంగా వేద, స్మార్త, ఆగమ శాస్త్ర పండితులను ఘనంగా సత్కరిస్తారు. ఈ సందర్భంగా కదంబ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయనున్నారు. అదే రోజు రాత్రి ఏడు గంటలకు గరుడ వాహనంపై స్వామి, అమ్మవార్లను అన్నవరం గ్రామంలో ఊరేగిస్తారు.ంపు వజ్ర కిరీటాలంకరణసత్యదేవుని దేవేరి అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారికి పెద్దాపురానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీ లలితా రైస్ ఇండస్ట్రీ అధినేతల్లో ఒకరైన మట్టే సత్యప్రసాద్, సూర్యకమల దంపతులు వజ్ర కిరీటం తయారు చేయించిన విషయం తెలిసిందే. కేజీ బంగారం, వజ్రాలతో రూ.2 కోట్ల వ్యయంతో ఈ కిరీటాన్ని తయారు చేయించారు. సత్యదేవుని ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ కిరీటాన్ని సమర్పించనున్నారు. దీనిని అమ్మవారికి మంగళవారం అలంకరిస్తారు. దీంతో పాటు దాత దంపతులు స్వామి, అమ్మవార్లకు తయారు చేయించిన వజ్రాల కర్ణాభరణాలను కూడా అలంకరిస్తారు9న ధ్వజస్తంభానికి బంగారు తాపడంకాగా, నెల్లూరుకు చెందిన దాతలు రూ.3 కోట్ల వ్యయంతో బంగారు ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9న ధ్వజస్తంభానికి బంగారు రేకు తాపడం చేయనున్నారు. దీనికి ఈ నెల ఏడో తేదీ నుంచి ఏర్పాట్లు చేయనున్నారు.

## చోరీ ముఠా గుట్టురట్టు



కొవ్వూరు: పంట పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను పగులకొట్టి కాపర్ వైర్ల చోరీకి పాల్పడుతున్న ముఠాను కొవ్వూరు రూరల్ పోలీసులు పట్టుకున్నారు. స్థానిక రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రూరల్ సీఐ పి.శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు కేసుల్లో నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు, నల్లజర్లలో మూడు, కొవ్వూరు పట్టణంలో రెండు కేసుల్లో మూడు, చాగల్లు, గోపాలపురం, తాళ్లపూడి స్టేషన్ల పరిధిలో ఒక్కొక్కటి చొప్పున, రాజానగరంలో రెండు, అన్నవరంలో రెండు కేసుల్లో నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లను పగులకొట్టి, వాటిలో కాపర్ వైర్లను ఈ ముఠా చోరీ చేసింది. ఇందులో ప్రధాన నిందితుడు కొవ్వూరు మండలం వేములూరుకు చెందిన సారిక సురేష్. ఇతను అప్పుడప్పుడూ తాపీపని నిమిత్తం హైదరాబాద్ వెళ్లేవాడు. అక్కడ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చినశంకర్లపూడికి చెందిన పల్లా లోవరాజు, వేములూరుకు చెందిన తంపర సురేష్, సారిక దుర్గారావు, మంగిన అజిత్‌కుమార్‌లతో పాటు దొరయ్యచెరువు ప్రాంతానికి చెందిన మట్టా శివ, మల్లిచెట్టు డోలానంద్‌లలో ఒకేచోట తాపీ పని చేస్తుండేవాడు. ప్రధాన నిందితుడు సురేష్‌కు ఎలక్ట్రిషన్ పని కూడా రావడంతో పొలాల్లో ఉండే ట్రాన్స్‌ఫార్మర్లను పగులకొట్టి రాగి వైర్లు చోరీ చేయవచ్చని మిగతా ఏడుగురికి చెప్పారు. దీంతో ఆ ఎనిమిది మందితో పాటు పారుపాక గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలుడితో వివిధ ప్రాంతాల్లో 22 ట్రాన్స్‌ఫార్మర్లను పగులకొట్టి కాపర్ వైర్లను చోరీ చేశారు. ఈ మేరకు తొమ్మిది పోలీస్ స్టేషన్ల పరిధిలో 18 కేసుల్లో వీరి నిందితులు. రాత్రిపూట ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి వైర్లు చోరీచేసి లోవరాజుకి చెందిన వ్యాన్‌లో తరలించేవారు. అనంతరం పాత ఇసుప సామాన్లు విక్రయించే వ్యాపారులు సీతంపేటకు చెందిన నరమామిడి సత్యనారాయణ, పెరవలి మండలం కాపవరానికి చెందిన చింతలపూడి సత్యనారాయణ, రాజమహేంద్రవరంలో లాలాచెరువు హౌసింగ్‌బోర్డు ప్రాంతానికి చెందిన పన్నెరు నందికేశవరావు, కిర్లంపూడికి సరిసిక కృష్ణకు చెందిన పాత సామాన్ల దుకాణాల్లో విక్రయించే వారు. ఆదివారం చిడిపి గ్రామంలో వారంతా కలసి ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్లు చోరీకి వెళుతుండగా ఎస్సైలు కె.జగన్‌మోహరావు, రూరల్ ఎస్సై కె.సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసు బృందం నిందితులు ఏడుగురితో పాటు సామాన్లు కొంటున్న నలుగురిని పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితుల నుంచి రెండు ఆటోలు, రూ.2.40 లక్షలు స్వా?ధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో కాకినాడ జిల్లా పారుపాక గ్రామానికి చెందిన బాలుడు పరారీలో ఉన్నట్లు వివరించారు

## అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలో స్వర్ణ పతకాలు

మామిడికుదురు: భూటాన్ దేశంలోని చింపూలో జరిగిన ఫస్ట్ ఓపెన్ ఇంటర్నేషనల్ గేమ్స్%-%2024 బాక్సింగ్ పోటీల్లో మన రాష్ట్రానికి చెందిన ఏడుగురు క్రీడాకారులు ప్రతిభ కనబరిచారని బాక్సింగ్ కోచ్ చిట్టూరి చంద్రశేఖర్ శనివారం తెలిపారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ నింజా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత నెల 26 నుంచి 28వ తేదీ వరకూ జరిగిన పోటీల్లో మన రాష్ట్రానికి చెందిన ఆరుగురు క్రీడాకారులు బంగారు పతకాలు గెలుపొందగా, ఒకరు వెండి పతకం సాధించారన్నారు. జి.పావణి సాయిమహి (గెద్దాడ), ఎం.ప్రసీద (గూడపల్లి), సీహెచ్ అఖిలప్రియ (మానేపల్లి), ఎస్‌కే నస్రీన్ (రాజమహేంద్రవరం), ఎం.వందన (అనంతపురం), ముఖేష్ సాయియాదవ్ (తిరుపతి) బంగారు, వై.దివ్యవాణి (అరవ-పాలెం) వెండి పతకం కై వసం చేసుకుందన్నారు. వీరు తన వద్ద తర్ఫీదు పొందారని చెప్పారు. ఎన్‌ఆర్ఐ పితాని నాగరాజు వీరికి స్పాన్సర్‌గా వ్యవహరించారన్నారు.

## ఆరోగ్య బీమాపై జీఎస్టీ.. ప్రభుత్వానికి ఏడాదికెన్ని కోట్ల రాబడి అంటే?




దిల్లీ: జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను తొలగించాలన్న డిమాండ్ల వేళ ఆసక్తికర గణాంకాలను కేంద్రం పార్లమెంట్ ముందుంచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జీఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఈ మేరకు లోక్‌సభ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి సోమవారం లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సైతం ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించాలంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18 శాతం చొప్పున జీఎస్టీ వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అదానీ వారసులొచ్చేస్తున్నారు.. 70 ఏళ్లకు గౌతమ్ అదానీ రిటైర్‌అయితే, పేదలు, దివ్యాంగుల కోసం ఉద్దేశించిన రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్, జన ఆరోగ్య బీమా పాలసీ, నిర్మయ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ వంటి కొన్ని రకాల బీమా పాలసీ ప్రీమియంలను జీఎస్టీ నుంచి మినహాయించినట్లు చౌధరి చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ?8,262.94 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో ?7,638 కోట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో ?5,354 కోట్లు ఆరోగ్య బీమాపై జీఎస్టీ రూపంలో వచ్చినట్లు మంత్రి చెప్పారు. జీఎస్టీ తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## చదువులు తడబడి



రాజమహేంద్రవరం: నేటి బాలలే రేపటి పౌరులు. వారే భావి భారత భాగ్య విధాతలు. అటువంటి చిన్నారులను సమున్నతంగా తీర్చిదిద్దేందుకు గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. పిల్లలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి చదువేనని త్రికరణ శుద్ధిగా నమ్మిన నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో, విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకుని వచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, మన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటేలా సరికొత్త వినూత్న విధానాలు అవలంబించారు. పాఠశాల భవనాలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దారు. పేద పిల్లలు కూడా అందరితో సమానంగా తలెత్తుకుని ముందుకు కదిలేలా జగనన్న విద్యా కానుక అందించేవారు. ఇంకా ద్విభాషా పాఠ్య పుస్తకాలు, ట్యాబులు, స్మార్ట్ టీవీలు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (ఐఎఫ్‌పీ) వంటివి అందుబాటులోకి తెచ్చారు. పేద, మధ్య తరగతి పిల్లలకు మేలు చేసే ఇటువంటి విధానాలను ఏ ప్రభుత్వమైనా కొనసాగించాలి. కానీ, సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి సర్కారు సర్కారీ పాఠశాలలపై చిన్నచూపు చూస్తున్నట్టుగా కనిపిస్తోంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తిరిగి శ్రీపచ్చశ్రీనీడలు క్రమంగా కమ్ముకుంటున్నాయి.ప్రాథమిక స్థాయి నుంచే ఉన్నత ప్రమాణాలతో కూడిన చదువును అందించే లక్ష్యంతో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సబ్జెక్ట్ టీచర్లతో బోధనకు శ్రీకారం ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసింది. తద్వారా వివిధ పాఠశాలల్లో అదనంగా ఉన్న సబ్జెక్ట్ టీచర్లను అవసరం ఉన్న ఇతర పాఠశాలల్లో డిప్యుటేషన్‌పై బదిలీ చేసింది. ఇదంతా వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరవడానికి ముందే చేపట్టేవారు. అయితే ఈసారి విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు 45 రోజులవుతున్నా.. సబ్జెక్ట్ టీచర్లు అందుబాటులో ఉన్నా.. సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయడంలో కూటమి ప్రభుత్వం అంతు లేని జాప్యం చూపుతోంది.

## వ్యర్థాల శుద్ధి.. నిత్య విధి ప్లాంట్ల నిర్వహణ ఇలా..



మలికిపురం: కేజీ బేసిన్ పరిధిలోని ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో ఆయిల్, విష పదార్థాలతో కూడిన వ్యర్థాల శుద్ధికి ఓఎన్జీసీ తీవ్రంగా శ్రమిస్తోంది. ఆయిల్ ఉత్పత్తి పడిపోయి నీటి శాతం అధికంగా వస్తున్న నేపథ్యంలో వ్యర్థాల నిర్వహణ ఆ సంస్థకు భారం అవుతోంది. సుమారు 500కు పైబడి ఆయిల్, గ్యాస్ బావులున్న కేజీ బేసిన్‌లో రోజుకు 5,900 క్యూబిక్ లీటర్ల (59 లక్షల లీటర్ల) ఆయిల్ వ్యర్థాల శుద్ధి జరుగుతోంది. దీనికోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం గోపవరం జీసీఎస్, కేశనపల్లి స్ట్రక్చర్ పరిధిలోని గొల్లపాలెం జీసీఎస్, తాటిపాక జీసీఎస్, కృష్ణా జిల్లా లింగాల జీసీఎస్‌లలో నాలుగు ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేసింది. వీటిని సుమారు రూ.220 కోట్లతో నిర్మించి ఓ సంస్థకు కాంట్రాక్టును ఓఎన్జీసీ ఇచ్చింది.కజీ బేసిన్‌లో ఆయిల్, గ్యాస్ నిక్షేపాల వెలికితీత కార్యకలాపాలు దాదాపు 1970 నుంచి ప్రారంభించినప్పటికీ ఆయిల్‌తో పాటు వెలికివస్తున్న వ్యర్థాలను ఎక్కడికక్కడ భూ భాగంపై వదిలి వేయడంతో నానాటికీ కాలుష్య కారకాలు పేరుకుపోతున్నాయి. కేజీ బేసిన్‌లోని సుమారు 28 గ్యాస్ కలెక్షన్ స్టేషన్ల (జీసీఎస్)లో ఆయిల్, గ్యాస్ బావులు ఉన్నాయి. ఆయా బావుల ద్వారా పైకి వచ్చే క్రూడాయిల్‌ను జీసీఎస్‌ల్లోని భారీ ట్యాంకుల్లో నిల్వ ఉంచి క్రూడాయిల్, వ్యర్థాలతో కూడిన నీటిని వేరు చేస్తారు. పదేళ్ల కిందటి వరకూ ఇలా వేరు చేసిన వ్యర్థ జలాలను చమురు సంస్థలు ఎక్కడికక్కడ విడిచి పెట్టేవి. ఒక్కో ఆయిల్ జీసీఎస్ నుంచి రోజుకు సుమారు 25 వేల నుంచి 30 వేల లీటర్ల వ్యర్థ జలాలు విడుదల అవుతున్నట్లు అంచనా. క్రూడాయిల్‌లో లిగ్రాయిన్స్, పెట్రోల్ ఈథర్, కిరోసిన్, హైడ్రోకార్బన్ వాయువులు, పెట్రోల్, గ్యాస్ తదితర ఇంధనాలు మాత్రమే ఉంటాయి. ఇవి యంత్రాలు నడిచేందుకు, ఇతర రసాయన అవసరాలకు తప్ప మొక్కలు, జంతువులు పెరిగేందుకు ఏమాత్రం ఉపయోగపడవు. అంతేకాకుండా వాటికి అపకారం చేస్తాయని రసాయన శాస్త్ర నిపుణులు చెబుతున్నారు క్రూడాయిల్ నుంచి వేరు చేసిన జలాల్లో సుమారు 20 శాతం ఆయిల్ వ్యర్థాలు ఉంటాయి. ఇవి కూడా వడగట్టాలంటే చమురు సంస్థలకు అధిక ఖర్చుతో కూడుకున్న పని. దీంతో పదేళ్ల కిందటి వరకూ దాని జోలికి వెళ్లకుండా వ్యర్థాలతో కూడిన జలాలను ఆయా బావుల సమీపంలోనే వదిలేసేవారు. రసాయన శాస్త్ర నిపుణులు చెబుతున్న వివరాల మేరకు ఈ వ్యర్థాలు పడిన ప్రాంతంలో వాణిజ్య పంటలు, చెట్ల పెరుగుదల అంతగా ఉండదు. దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అలాగే ఈ వ్యర్థాల నీరు ప్రవహించే నదులు, డ్రైన్లు, సముద్రాలు, చెరువుల్లో మత్స్య సంపద చనిపోతుంది. పునరుత్పత్తిపై కూడా ప్రభావం పడి మత్స్య సంపద తరిగిపోతుంది. పర్యావరణ ప్రేమికులు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడంతో ఓఎన్జీసీ వ్యర్థాల నీటి శుద్ధి చేయడం ప్రారంభించింది.ప్రస్తుతం కేజీ బేసిన్‌లో శుద్ధి చేసిన వ్యర్థ జలాల నుంచి 20 శాతం తిరిగి ఆయిల్ వస్తుంది. దీనిని నేరుగా స్థానిక జీసీఎస్‌లకే పంపుతారు. 70 శాతం శుద్ధి చేసిన జలాలు వస్తాయి. ఈ నీటిని ఆయా జీసీఎస్‌ల పరిధిలో డ్రై వెల్స్ (ఒట్టిపోయిన బావులు) లోనికి జీసీఎస్‌కు ఆయిల్ వచ్చిన పైప్ నుంచే ఇంజక్షన్ పైప్‌లైన్ ద్వారా నేరుగా నింపుతారు. డ్రై వెల్స్ నిండిపోతే సముద్రతీరాలు ఉన్నచోట నేరుగా పైప్‌లైన్లు వేసి సముద్రంలోకి పంపిస్తున్నారు. పది శాతం స్లడ్జ్ వస్తుంది. ఇది కేక్ మాదిరిగా ప్లాంట్ల వద్దనే ఉంటుంది. దీనిని కొవ్వొత్తుల తయారీ, ఇతర రసాయన పరిశ్రమల్లో వినియోగిస్తారు. ఈ స్లడ్జ్ కేక్‌లను ఆయా కంపెనీలు నేరుగా ఓఎన్జీసీ నుంచి కొనుగోలు చేసుకుంటాయి.

## సరస్వతీఘాట్లో స్వచ్ఛభారత్ మొక్కలు నాటిన ఆదిత్య వాలంటీర్లు




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలల ఎన్.ఎస్.ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 108 మంది పాల్గొనగా వారి చే పచ్చదనము పరిశుభ్రత మరియు మొక్కలు నాటే కార్యక్రమం సరస్వతి ఘాటు వద్ద ఉదయం ఆరున్నరకు ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ ముప్పాళ్ల సుబ్బారావు వాలంటీర్లకు స్ఫూర్తివంతమైన ,భగత్ సింగ్ వంటి నాయకులు దేశం కోసం ఉరికంబం కూడా ఎక్కారని,ఈ ప్రపంచంలో ఎంత డబ్బు సంపాదించినా,సామాజిక ఆధ్యాత్మిక సేవ చేసే వారికి ఉన్న గౌరవం, మరి ఎవరికి ఉండదని,మనిషి జన్మ సార్థకం కావాలంటే అంత:సౌందర్యం ఉండాలని ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థి నీ విద్యార్థులు డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి ,గంగిరెడ్డిల నేతృత్వంలో ఈ విధంగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొనడం ముదావహం! అని తెలిపారు.తాను పత్రికల్లో ఆదిత్య విద్యార్థులు అనేక సేవలలో పాల్గొన డం చూస్తూ ఉంటానని చెప్పారు. సమాజానికి మేలు చేయడం అనే మంచి లక్షణం కలిగి ఉండడము అందరివల్ల కాదని అది ఒక ముఖ్యమైన లక్షణం అని ఈ సందర్భంగా చెప్పారు. నిత్యం ఏదో ఒక సేవా,సాంస్కృతిక , ఆధ్యాత్మిక కార్యక్రమా లలో లోవీరిని చూస్తూ ఉంటానని ,నిజమైన అందం ఏదంటే హృదయ సౌందర్యమేనని ఆయన పలు నాయకుల యొక్క జీవితాలను ఉటంకిస్తూ స్ఫూర్తివంతమైన ఉపన్యాసం ఇవ్వడం విశేషం. ప్రస్తుతం సమాజానికి ఇటువంటి యువతే కావాలని చెప్పారు. డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ తను 2003 నుండి ఈ ఎన్. ఎస్, ఎస్ కార్యక్రమాలు విరివిగా చేస్తున్నానని పిల్లలకు సామాజిక సేవ పట్ల స్ఫూర్తి కలిగించడానికి తను ఈ విధంగా చేస్తున్నాను ఇప్పటికైనా 60 సార్లు రక్తదానం కూడా చేశానని పిల్లలను కూడా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని చెబుతూ, ప్రోత్సహిస్తూ ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తోట సుబ్బారావు, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ కె.సుధాకర్ పట్నాయక్, ఓ.ఎన్.జి.సి ఉద్యోగి సేవా రత్న లోలభట్టు శ్రీనివాసరాజు, ఎన్.ఎస్.ఎస్ అండ్ యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ జి .వి .ఎస్. నాగేశ్వరరావు ,డాక్టర్ బి హెచ్.వి.రమాదేవి ,పి. ఓ.కె.మహేశ్వరి,కంప్యూటర్ లెక్చరర్ పోలుకొండ సాయి పాల్గొన్నారు. సరస్వతి ఘాట్ లో వాలంటీర్లు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను తొలగించి 12 అడుగుల పనస ,మామిడి మొక్కలు నాటారు. వాలంటీర్లను ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణికుమార్ ఎస్.కె ఎన్ రెహమాన్ , రామకృష్ణ,చంద్రశేఖర్లు అభినందించారు.

# స్కీం వర్కర్లు చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు

### తక్షణం నిలుపుదల చేయాలని నిరసన - జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపిన కార్మికులు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి స్కీం వర్కర్లు చిరుద్యోగులపై జరుగుతున్నరాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు తక్షణం నిలుపుదల చేయాలని, ఏ ఒక్క ఉద్యోగిని తొలగించరాదని డిమాండ్ చేస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఏపీ కమిటీ పిలుపుమేరకు సోమవారం తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరు కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో స్కీం వర్కర్లు, చిరు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో మండుటెండలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం.సుందర్ బాబు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడుతూతెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుండి నేటి వరకు రాష్ట్రంలో అనేక జిల్లాల్లో వివిధ రంగాల కార్మికులను అక్రమంగా తొలగిస్తున్నారని, ఈ తొలగింపులన్నీ రాజకీయ అక్రమ తొలగింపులే అన్నారు. దీనికి చట్టబద్ధత లేదని స్థానిక గ్రామ పెద్దలు కక్షలతో తొలగిస్తు కొత్తవారిని ఈ ఖాళీలలో ఉద్యోగాల్లో నియమించి లక్షలో డబ్బులు దండుకోవాలన్నది కొందరు నాయకుల ప్రయత్నం అన్నారు. అరకోరా వేతనాలతో ప్రభుత్వ శాఖలలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించ కుండా వారిని వేధింపులకు గురి చేయడం బలవంతంగా తొలగించడాన్ని తీవ్రంగా



ఖండించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం ఇలా ఉద్యోగుల్ని కార్మికుల్ని రోడ్డు మీదకు తీసుకు రావడం వల్ల వారి పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నికల్లో ఇంటికి వెళ్లారని నూతన ప్రభుత్వం తమనేదో ఉద్ధరిస్తారని ఆశలు పెట్టుకుంటే మొత్తానికి బయటికి గెంటివేస్తున్నారని అన్నారు. ఉద్యోగులు రాజకీయ పార్టీల నాయకులం కాదని విధి విధానాలతో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్నామని ఐదు సంవత్సరాలకు ఒకసారి మీరు మారిపోయినట్టుగా మమ్మల్ని మార్చడం చట్టబద్ధత కాదని హెచ్చరించారు. సంబంధిత శాఖ అధికారులు అక్రమ తొలగింపులు వేధింపులపై మౌనంగా ఉండడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ మూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి పూర్ణిమ రాజు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్, సిఐటియు జిల్లా నాయకులు పి తులసి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వాల రాంబాబు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మాణిక్యంబ, జిల్లా ప్రధాన కార్యదర్శి వై బేబీ రాణి, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి ఎం వెంకటలక్ష్మి, ఏపీ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ నాయకులు చిట్టా బేబి, ఏపీ వెలుగు యానిమేటర్స్ యూనియన్ నాయకులు ప్రమీల, ఏపీ ఫీల్డ్ అసిస్టెంట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే ప్రకాష్ తదితరులు ఈ సందర్భంగా మాట్లాడారు. పెద్ద సంఖ్యలో వివిధ రంగాల నుండి చిరుఉద్యోగులు, స్కీం వర్కర్లు పాల్గొన్నారు.

# శంఖవరం ఆదర్శ బడిలో ప్రత్యేక వైద్య శిబిరం

### 600 విద్యార్థుల్లో 80 మందికి వైద్య పరీక్షలు మలేరియా, డెంగీ జ్వరాల్లేవ్ ఫలించిన పర్వత సురేష్ ప్రయత్నం

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :ప్రస్తుతం వాతావరణం పరిస్థితులు, దోమల విస్తృతి, బడి విద్యార్థుల్లో కొందరికి జ్వరం లక్షణాలు కనిపించడంతో ముందు జాగ్రత్త చర్యగా ప్రత్యేక వైద్య శిబిరాల నిర్వహణ ఆవశ్యకత పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులకు సోమవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ పాఠశాలలో కొందరు విద్యార్థులకు జ్వరం లక్షణాలు ఉన్నాయని నిర్ధారించుకున్న పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ సదరు విషయాన్ని స్థానిక పంచాయతీ కార్యదర్శి చెన్నమశెట్టి శ్రీరామ చంద్రమూర్తి, స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి ఆర్.వి.వి. సత్యనారాయణ దృష్టికి తీసుకు వెళ్ళారు. ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించాలని సూచించారు. దీంతో వైద్యులు ఆర్.వీ.వీ. ఆదేశాల మేరకు ఆస్పత్రి ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్ నేతృత్వంలో ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రెండు బడుల్లోని 600 మంది విద్యార్థుల్లో ప్రధానంగా డెంగీ జ్వర లక్షణాలు ఉన్న 50 మంది, అలాగే మలేరియా జ్వర లక్షణాలు ఉన్న మరో 50 మందిని ప్రత్యేకంగా ఎంపిక



చేసారు. డెంగీ అనుమానితుల్లో 40 మందికి, మలేరియా అనుమానితుల్లో మరో 40 మందికీ వైద్య, రక్త పరీక్షలు చేసారు. ఈ 80 మందిలో ఎవరికీ డెంగీ, మలేరియా లేదని నిర్ధారించారు. జ్వరం, వళ్ళు, తల, కడుపు నొప్పులకు పారాసిటమాల్, ఆల్బెండాజోల్ వగైరా మాత్రలను ఇచ్చారు. మిగతా విద్యార్థులను పరీక్షించే నిమిత్తం బుధవారం మరో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుకు నిర్ణయించారు. పాఠశాల, కళాశాల, వసతి గృహం గదుల కిటికీలకు మెస్సులు లేవని, అందువల్ల లోపలికి దోమలు, ఈగలు విపరీతంగా లోపలికి వస్తున్నాయని, పాఠశాల దగ్గర మురుగు నీరు నిల్వ ఉందనీ, పరిశుభ్రత, తగు జాగ్రత్తలు పాటించాలని విద్యా సంస్థ యాజమాన్యానికి సూచించినట్లు వైద్యులు శ్రీరామ్ కుమార్ "విశ్వం వాయిస్" కు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.కృష్ణవేణి,ఆస్పత్రి సీహెచ్ఓ. మేరీమణి, శంఖవరం ఏఎన్ఎంలు. గ్లోరీ, బ్లాండినా, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ యర్రబ్బాయి, మండపం ఎంఎల్.హెచ్.పి. సమీర, శంఖవరం ఎంఎల్.హెచ్.పి. రత్నశ్రీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు


## పశు వైద్య అధికారులు కొరత

### ఇబ్బందులు పడుతున్న రైతులు

:అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం లో 23 గ్రామ సచివాలయాలు ఉండగా 11 వేలు పశువులు ఉన్నాయి. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు అనగా పశువులు భీమా, పశువులకు వచ్చే వ్యాధులకు ఒక్కరే మండల వైద్య అధికారి సేవలు అందిస్తున్నారు. అల్లవరం, దేవగుప్తం, కొమరగిరిపట్నం గ్రామాల్లో ప్రభుత్వం పశు వైద్య శాళలు ఉన్నాయి. దేవగుప్తం, కొమరగిరిపట్నం పశు వైద్య సాలాలకు వైద్య అధికారులు లేరు, అల్లవరం వైద్య అధికారే మిగిలిన గ్రామాల కు వైద్య సేవలు అందిస్తున్నారు. అల్లవరానికి అటెండర్ కానీ, కాంపౌండర్ గాని లేరు. డాక్టర్ లేని సమయం లో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు.ఇప్పటికయినా ప్రభుత్వం వైద్య అధికారులని, కాంపౌండర్ లని, అటెండర్ లని నియమించి పశువుల రైతులకు సేవలు అందించేలాగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## మాదిగ జాతి మంద కృష్ణ మాదిగ రుణాన్ని తీర్చుకోవాలి

### ఎమ్మార్పీఎస్ నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ.



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం బస్టాండ్ సెంటర్లో ఉత్తర కోస్తా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ముమ్మిడివరం చిన్న సుబ్బారావు మాదిగ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మాదిగ ఉప కులాలు, మాల ఉపకులాల ఆకాంక్ష అయిన వర్గీకరణ ప్రక్రియ సుప్రీంకోర్టు తీర్మానం చేసి ఎస్సీ బ్రతుకుల్లో ఎస్సీ, ఎస్టీ ఉపకలాలు వర్గీకరణ చేసుకోవచ్చని ఒక ప్రణాళిక విడుదల చేయడమనేది మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ సేవా నేరతి త్యాగం పడిన అవమానాలు మాదిగ జాతి ఆయన రుణం తీర్చుకోవాలి అని తెలియజేశారు. ప్రధాని మోడీ వర్గీకరణకు మాటిచ్చి ఇచ్చిన మాట నెరవేర్చుకున్నందుకు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో ఉమ్మడి గవర్నమెంట్ లో ఉన్న మూడు పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. హైదరాబాదుకు మాదిగ జాతి దేవుడు మహాత్ముడు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్న తరుణంలో ప్రతి గ్రామం నుంచి మనమందరము ఆయనకు స్వాగతం పలకడానికి హైదరాబాదు వెళ్లాలన్నారు. ప్రతి గ్రామంలోనూ దండోరా దిమ్మలు స్థాపించాలని, పోరాటం చేసిన తరువాత భారతదేశానికి ఎలాంటి విముక్తి జరిగిందో అలాగే 30 ఏళ్ల చరిత్రలో మాదిగ ఉపకలాలకు స్వాతంత్ర్యం ఆగస్టు ఒకటిన వచ్చిందని తెలియజేశారు. అంబేద్కర్ ఇచ్చిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ఉండి కూడా అగ్రవర్ణాల నుండి రక్షణ లేని పరిస్థితి ఉందని, ఈరోజు ఈ పత్రికా విలేకరుల సమావేశం రెండు కారణాల వలన పెట్టడం జరిగిందని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గారికి ఎంఆర్పిఎస్ ఉద్యమం తరపున మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ తరపున రఘుదేవపురం లో జరిగిన సంఘటనను తమరు మానవతా దృక్పథంతో ఆలోచించి అగ్రవర్ణ వాళ్ళ పిటిషన్ పెడితే ఆగు మేఘాల మీద ఒకటి రెండు రోజుల్లో ముందుకు వస్తున్న గవర్నమెంట్ అధికారులు దళిత ఇచ్చిన కంప్లైంట్ లు కూడా త్వరితగదిని పరిష్కరించాలని, రఘు దేవపురంలో జరిగిన సంఘటనను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. అగ్రవర్ణాలకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయం ఉండకూడదు అన్నారు. మామీద ఎంక్వైరీ వేయడానికి సంసిద్ధమైన మీరు మేమిచ్చిన కంప్లైంట్ ను కూడా స్వీకరించి రెండిటిని సమాన దృష్టితో పరిష్కరించాలని కోరారు. అగ్రవర్ణాలుగా ఉన్న గత కలెక్టరు మీద ,కోట్లు కుంభకోణం జరిగిందని అప్పటి ఎమ్మెల్యే మీద డైరెక్ట్ గా పేపర్ లో పెద్ద పెద్ద అక్షరాలతో రాసినా కలెక్టర్ని ఏం చేశారు? ఎమ్మెల్యేని ఏం చేశారని ఆయన అన్నారు. 26 లక్షలు ఎకౌంట్లో తప్పు చూపించి ఆఫీసు సిబ్బంది సెక్రటరీ నిర్లక్ష్యం, ఈవోపీఆర్డి ,డీఎల్ పి వో లు ఏ కారణం చేత 26 లక్షల దానిని 76 లక్షలని, రెండు కోట్లు అని మాట్లాడ్డం సరికాదని మేము ఇచ్చిన అభ్యర్థనను, పిటిషన్ను ఒకేసారి ఎంక్వయిరీ చేయాలని కలెక్టరును కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

# యామినీ కృష్ణమూర్తికి తూ.గో.జిల్లా ఉమ్మడి భట్రాజుల సంఘం నివాళి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:ప్రముఖ కూచిపూడి, భరతనాట్యం నృత్య కళాకారిణి యామినీ కృష్ణమూర్తి మృతికి ఆదివారం స్థానిక జె.ఎన్.రోడ్. షిరిడి సాయి మార్గ్ లో, హెరిటేజ్ రాయల్ అపార్ట్మెంట్ లో గల భట్రాజుల సంఘం కార్యాలయంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా భట్రాజుల సంఘం అధ్యక్షులు సేవారత్న లోలభట్టు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి, ఆమె చిత్రపటానికి పూలమాల అలంకరించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా లోలభట్టు శ్రీనివాసరాజు మాట్లాడుతూ సంబేపల్లి వాసి భారతీయ నర్తకి పద్మశ్రీ యామిని కృష్ణమూర్తి (84) భట్రాజుల కులానికి వన్నె తెచ్చారని, భరతనాట్యం కూచిపూడి, ఒడిస్సి నృత్యాలలో నిష్ణాతురాలుగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆమె కాలి గజ్జల సవ్వడికి ప్రతి ఒక్కరి గుండెలు ఝల్లుమనాల్సిందే!కరతాళ ధ్వనులు మిన్ను ముట్టాల్సిందే.. ముంగర కృష్ణమూర్తిరాజు దంపతులకు 1940 డిసెంబర్ 20న జన్మించిన ఆమె మరణం శోచనీయమని, ఈమె పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ వంటి ఎన్నో బిరుదులు పొంది రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ ముందు నృత్యం చేసి అంతర్జాతీయ స్థాయిలో ఆమె కీర్తిని చాటారన్నారు. తన జీవితాన్ని మొత్తం నృత్య కళకు అంకితం చేసి, అనేక క్రొత్త నాట్య విధానాలు రూపొందించి, దూరదర్శన్ లో ధారావాహిక ప్రదర్శనలు ఇచ్చారని మా భట్రాజుల కులానికి గర్వకారణం అని లోలభట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా భట్రాజుల సంఘం అధ్యక్షులు సేవారత్న లోలభట్టు శ్రీనివాసరాజు, కార్యదర్శి చల్లగాలి వెంకటరామరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కార్యభట్టు రవీందర్ రాజు, గౌరవ సలహాదారులు భల్లం పరమహంస రాజు, మహిళా కార్యదర్శి డాక్టర్ బిహెచ్. వి.రమాదేవి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించారు.

## మెజిస్ట్రేట్ ని,ఎస్సై ఎల్ శీను నాయక్ ని సిబ్బందిని ప్రజలు అభినందించారు

### ఆలమూరు మండల జాతీయ రహదారి పై దారి దోపిడీలు చేసిన కేసులో నిందుతులకు జైలు శిక్ష

కొత్తపేట ఆలమూరు ఆగస్టు 5. విశ్వం వాయిస్ న్యూస్. ఆలమూరు మండల పరిధిలో ఉన్న జాతీయ రహదారి పై దారి దోపిడీలు చేసిన ఇద్దరు ముద్దాయిలకు ఒక్కొక్కరికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు పదివేల రూపాయలు జరిమానాను ఆలమూరు మేజిస్ట్రేట్ వారు ఐ.ప్రవీణ్ కుమార్ విధించినట్లు ఆలమూరు యస్ ఐ శ్రీనివాస్ నాయక్ తెలిపినారు. వివరాలలోకి వెళ్తే గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఆలమూరు మండల పరిధిలో ఉన్న జాతీయ రహదారిపై రాత్రి సమయాలలో దారి దోపిడీలకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదులపై ఆలమూరు యస్ ఐ శ్రీనివాస్ నాయక్ 1) 281/2023 యూ యస్ 386 ఆర్ డబ్ల్యూ 34 ఐ పి సి 2) 282/2023 యూ యస్ 386 ఆర్ డబ్ల్యూ 34 ఐ పి యస్ గా కేసులు నమోదు చేసి, 30.10.2023 వ తేదిన దారి దోపిడీలకు పాల్పడిన 1) పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు మండలం సంజీవ గాంధి నగర్ కు చెందిన గుబ్బల మోషే, సన్ ఆఫ్ శ్రీను మరియు 2) రాజమహేంద్రవరం నకు చెందిన పొడుగు శివ, సన్ ఆఫ్ గోపాల్ అనువార్లను మరియు మరొక ఇద్దరినీ అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుంచి ఒక హీరో హొండా మోటార్ సైకిల్ మరియు కత్తి డబ్బులు సీజ్ చేసి వారిని జుడిషియల్ కస్టడీ కి పంపించడం జరిగినది తదనంతరం వారి పై ఆలమూరు కోర్టు నందు ఛార్జ్ సీట్ దాఖలు చేయగా, విచారణ అనంతరం ఆలమూరు మేజిస్ట్రేట్ ఇద్దరు ముద్దాయిలకు ఒక్కొక్కరికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు



పదివేల రూపాయలు జరిమానాను విధించి నట్లు తెలియజేశారు. ఈ కేసులో వాదనలు వి శ్రీరాములు వినిపించగా, ఆలమూరు హెడ్ కానిస్టేబుల్ జి ప్రభాకర రావు వారికి సహకరించి వారిని అప్పట్లో హైవేలో దారి దోపిడీలు మరియు కపిలేశ్వరం రోడ్లో దారి దోపిడీలు ఎక్కువ జరిగేవి,ఎల్ శ్రీను నాయక్ వచ్చిన వెంటనే దారి దోపిడీలు దొంగతనాలు అన్ని అదుపులోకి తీసుకురావడంతోపాటు ఈ కేసులో ముద్దాయిలపై విచలన త్వరితగెత్తిన జరగడానికి సహకరించినారు,దారి దోపిడిదారులపై శిక్ష పడినందుకు ఆలమూరు మెజిస్ట్రేట్ ని,ఆలమూరు ఎస్సై ఎల్ శీను నాయక్ ని మరియు సిబ్బందిని ప్రజలు అభినందిస్తున్నారు అని తెలియజేశారు

## నాపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదు

### రఘుదేవపురం పంచాయితీ ప్రెసిడెంట్ చంద్ర లీల



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో పంచాయతీ ప్రెసిడెంట్ ఇందు గుమెల్లి చంద్ర లీల విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ మా వదిన ప్రియదర్శిని ఆస్తికోసం రాజమహేంద్రవరం కోర్టులో 114/2024 నంబర్తో కేసు వేయడం జరిగిందని, రఘు దేవపురం గ్రామపంచాయతీ పరిధిలోను, కోరుకొండలో కూడా విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి ఆ సమావేశంలో ఒకలా చెప్పి కోర్టులో మరొక విధంగా పిటిషన్ వేయడం వెనుక అసలు నిజం ఏమిటి అనేది ప్రజలకు తెలియాలని అన్నారు. గౌరవ కోర్టు వారు ఇచ్చిన తుది తీర్పుకు లోబడి ఉంటానని ఆస్తి వివాదం పూర్తిగా న్యాయస్థానం పరిధిలో ఉన్నందున ఇంతకు మించి మాట్లాడనని నాపై చేసిన ఆరోపణలను ఖండిస్తూ, ఆస్తి వివాదం కోర్టులో ఉన్నందున కోర్టు తీర్పు వచ్చేవరకు నేనేమీ మాట్లాడనని దీనిని అందరూ గమనించాలని తెలియజేశారు.

# మనుషులకి కుక్కల నుంచి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలి

బహుజన్ సమాజ్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షులు గుర్రపు కొత్తియ్య కొత్తపేట ఆగస్ట్ 5.విశ్వం వాయిస్ న్యూస్.నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పలు ప్రాంతాల్లో రోడ్లపైకి వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.నియోజకవర్గ పరిధితో పాటు, పలు మండల కేంద్రాలు,గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. గతంలో ఆయా గ్రామాల్లో కుక్కలను బందించి అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టడం వంటివి చేపట్టేవారు.ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది. కుక్కలు దాడులు చేస్తుండడంతో పలువురు గాయాల పాలై ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. రహదారుల వెంట వెళ్లే ప్రజలు, మూగజీవాలు,పశువుల పైకి కుక్కలు పరుగులు తీసి దాడులు చేస్తున్నాయి.ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి వెంట కుక్కలు వెంబడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు.కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున వాకింగ్కు వెళ్లే వారు కుక్కల బారిన పడి గాయాల పాలవుతున్నారు. నియోజకవర్గ అన్ని గ్రామాల్లో దాదాపుగా ప్రతీ గ్రామంలో సుమారు వెయ్యి వరకు కుక్కలు ఉన్నట్లు ప్రాథమిక అంచనా

### విధి కుక్కలకు టీకాలు వేయించండి



ఉంది.ప్రాంతాల్లో కుక్కల దాడిలో పలువురికి చెందిన ఆవులు,గేదెలు, మేకలు,గొర్రెలు,కోళ్ళ మృత్యువాత పడ్డ సంఘటనలు సైతం ఉన్నాయి.

కుక్కల స్వైర విహారంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జనం జంకుతున్నారు. పలు గ్రామాల్లో వీధి దీపాలు సైతం సరిగా లేకపో వడంతో కుక్కలు గుంపులు,గుంపులుగా సేద తీరుతున్నారు. పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారిపై కుక్కలు దాడికి పాల్పడుతుండ డంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ఈ మధ్యకాలంలో చాలా గ్రామాల్లో కుక్కలు ప్రజలపై దాడులు చేయడం జరిగింది.కొన్ని కుక్కలకు భయంకరమైన వైరస్ సోకుతుంది.దానివల్ల మనుషులు తినే వంట పాత్రలను కుక్కలు తాకడం వల్ల ప్రజలకు ఆ వైరస్ షోకే ప్రమాదం కూడా ఉంటుంది. కాబట్టి వీధి కుక్కలకు టీకాలు వేయాల్సి ఉండగా అధికారులు పట్టించుకోకపోవడంతో బెడద తీవ్రమవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. అందుకు దీనికి సంబంధించిన అధికారులు ఈ కుక్కలను అడవి ప్రాంతాలకు తరలించడం లేదా కుక్కలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి మనుషులకి కుక్కల నుంచి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని కొత్తపేట నియోజకవర్గ రెవెన్యూ డివిజన్ అధికారి వారికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కాంద్రేగుల గంగరాజు నియోజవర్గం వైస్ ప్రెసిడెంట్ నెల్లి మహేష్,కొత్తపేట మండల వైస్ ప్రెసిడెంట్ విజ్జేశ్వరపు మునింద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, వర్గీకరణ పై న్యాయ పోరాటం చేస్తాం బొజ్జ ఐశ్వర్య



విశ్వం వాయస్-అమలాపురం రూరల్ ఎస్సీ, ఎస్టీ,వర్గీకరణపై సుప్రీం కోర్టువెలు వరించిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని దళిత నాయకురాలు బొజ్జ ఐశ్వర్య అగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రిజర్వేషన్ వల్లనే ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరుగుతుందని కులాలను విడగొట్టడం వల్ల ఎవరికి న్యాయం జరగదని, అన్నదమ్ముల కలిసి ఉన్న మా మధ్య చిచ్చుపెట్టిన సరికాదని,తమది మాదిగలపై పోరాటం కాదని దళితుల ఐక్యత కోసం పోరాటం అని దళిత నాయకురాలు బొజ్జ ఐశ్వర్యతెలిపారు.

# హర్షకుమార్ కు చిత్తశుద్ధి ఉంటె సుప్రీం తీర్పుని స్వాగతించాలి

## మాజీ సీఎం జగన్ ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదు

## రాజకీయ స్వార్ధం కోసమే చిచ్చు రేపుతున్న హర్షకుమార్

## మాల సోదరులు వాస్తవాలు గ్రహించి సహకరించాలి

## వర్గీకరణకు సహకరించడం ద్వారానే రాజ్యాధికారం కోసం ఉమ్మడి పోరాటం సాధ్యం

## మీడియాతో ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపాగు వెంకటేశ్వరరావు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ సారధ్యంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పుని స్వాగతిస్తూ, ధర్మాసనానికి కృతజ్ఞతలు చెబుతున్నామని ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపాగు వెంకటేశ్వర రావు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజా సంఘాలు తమకు ఈ విషయంలో అండగా ఉన్నారని ఆయన అన్నారు. గతంలో ఇచ్చిన ఐదుగురు జడ్జీల ధర్మాసనం తీర్పుని సవాల్ చేస్తూ ఇంప్లీడ్ అయిన పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్య ఉద్యోగాలతో పాటు ఆర్థిక, సామాజిక , రాజకీయ రంగాల్లో మాల మాదిగలతో పాటు 59ఉప కులాలు అభివృద్ధి చెందాలని గత 30ఏళ్లుగా పోరాటం చేస్తూనే ఉన్నామని, ఇప్పటికీ పలు కేసులను ఎదుర్కొంటూ కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని ఆయన చెప్పారు. ఇన్నాళ్లకు సుప్రీం ధర్మాసనం నుంచి సానుకూల తీర్పు రావడం ఆనందంగా ఉందన్నారు. అయితే తమ సోదరుడే అనుకుంటున్న జివి హర్షకుమార్ దీన్ని వ్యతిరేకించడం శోచనీయమని విచారం వ్యక్తం చేసారు. గతంలో ఐదుగురు జడ్జీల తీర్పు వచ్చినపుడు తాము ఎవరినీ విమర్శించలేదని వెంకటేశ్వరరావు గుర్తుచేశారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి, మనమంతా అన్నదమ్ములుగా కల్సి పనిచేద్దామని మాల సోదరులైన రాజకీయ నేతలు, ఏ ఏ ఎస్ , ఐపీఎస్ ఆఫీసర్లందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తొమ్మిది మంది జడ్జీల ధర్మాసనానికి వెళ్లాలని , ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పుని కొట్టేయించాలని చూస్తే ఎవరి మీద పోరాటం చేస్తున్నట్లని ఆయన ప్రశ్నించారు. హర్షకుమార్ తన రాజకీయ స్వార్ధ





ప్రయోజనాలకోసం, మళ్ళీ ఎంపీ టికెట్ కావాలన్నా స్వార్ధం కోసం మాలలను రెచ్చగొడుతున్నారని వెంకటేశ్వరరావు విమర్శించారు. మాల మాదిగల మధ్య చిచ్చు రేపి ఆనందించాలన్న యావ తప్ప మాల మాదిగల ఐక్యత ఏమాత్రం కోరుకోవడం లేదని ఆయన అన్నారు. సుప్రీకోర్టు పరిశీలించి ఐదుగురు జడ్జీల తీరుపై ఏడుగురు జడ్జీల ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు నియమించిందని, మాదిగలు కేవలం ఈ కేసులో ఇంప్లీడ్ అయ్యారని ఆయన గుర్తుచేశారు. ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై పిటిషన్లు వేయడానికి హర్షకుమార్ ప్రయత్నించడం దుర్మార్గమని ఆయన ధ్వజమెత్తారు. మాదిగలు, ఎస్సీ ఉపకులాల ఓట్ల కోసం పరితపించే హర్షకుమార్ 2004లో ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడ్డానని చెప్పడానికి సిగ్గులేదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా హర్షకుమార్ వాస్తవాలు గ్రహించి ,వర్గీకరణకు అంగీకరించి, ఏసీల రాజ్యాధికారానికి ఉమ్మడి పోరాటానికి సిద్ధం కావాలని ఆయన సూచించారు. లేదంటే నీ ఎత్తులు చిత్తులు గమనించి, మాలల్లో కూడా ఒంటరివాడివి కాక తప్పదని హర్షకుమార్ ను ఉద్దేశించి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఇక 1999నుంచి వర్గీకరణ అమలుకు ప్రయత్నించడం దగ్గర నుంచి ఆర్డినెన్స్ ద్వారా అమలు చేయించడం, ఇప్పుడు సుప్రీకోర్టు తీర్పు రావడం వరకు తమకు అన్నివిధాలా చంద్రబాబు నాయుడు సహకరించారని వెంకటేశ్వరరావు అన్నారు. అలాగే మొన్నటి ఎన్నికల్లో 14సీట్లు మాదిగలకు కేటాయించి సామాజిక న్యాయం పాటించారని గుర్తుచేశారు. మాదిగల సామాజిక న్యాయం కోసం వెన్నుదన్నుగా నిల్చిన చంద్రబాబుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు వెంటనే కేబినెట్ ని సమావేశ పరిచి తీర్మానం చేసి, సుప్రీం తీర్పుకి అనుగుణంగా వర్గీకరణ జీవోని అమలు చేయాలని కోరారు. చంద్రబాబుకి కృతజ్ఞత తెలియజేస్తూ హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు ఆగస్టు 16నుంచి యాత్ర చేస్తామని వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఈ ఉద్యమంలో అశువులు బాసిన వారి దగ్గర నుంచి సహకరించిన అందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. సోదరులు మాలలు కూడా తమకు మద్దతిచ్చి, కల్సి రావాలని ఆయన కోరారు. దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెట్టే రాజు మాదిగ మాట్లాడుతూ సుప్రీం తీర్పు చరిత్రాత్మకమని, ఎస్సీ ఎస్టీ వర్గాల్లో నూతన వెలుగులు నింపిందని అన్నారు. ఈ తీర్పుని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వాగతించారని, అయితే మాజీ సీఎం జగన్ ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదని ఆయన పేర్కొంటూ డా వైఎస్ ఆశయాల కోసమే వైస్సార్ సిపి పెట్టారా అనే సందేహం కలుగుతోందన్నారు. డా వైఎస్ హర్షకుమార్ కు చిత్తశుద్ధి ఉంటె సుప్రీం తీర్పుని స్వాగతించాలి

# ఆపత్కాలంలో అరవిరిసిన మానవత్వం- సుంకవల్లి సత్తిరాజు

దేవరపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదానికి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి సామాజిక విశ్లేషకులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజు మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సుంకవల్లి సత్తిరాజు మాట్లాడుతూమనకు అల్పమైనది,వేరొకరికి అత్యంత విలువైనది కావచ్చునని,మనమిచ్చే స్వల్పమైన ద్రవ్యం ఆపదలో ఉన్నవారికి కొండంత అండ నిస్తుందని పేర్కొంటూ, సాయం చేసిన వారు మరచిపోవాలి. సాయం పొందిన వారు గుర్తుంచుకోవాలి. ఈ ప్రపంచంలో కృతజ్ఞతకు మించిన మంచితనం లేదు. కృతఘ్నతకు మించిన పాపం లేదు. ఎవరి జీవితాలు శాశ్వతం కాదని, జీవించి ఉన్నంత కాలం గుప్పెడు మెతుకులే తప్ప ఎవరూ మెరుగు బంగారాన్ని మింగబోరని,

ఓడలు బండ్లు బండ్లు ఓడలు అవుతాయన్న సత్యం మరువరాదని,క్షణాల్లో జీవిత ముఖచిత్రం తారుమారుతుందని చెప్పడానికి ఈ అగ్ని ప్రమాద బాధితుల ఆవేదనలు, ఆక్రందనలే సాక్షీభూతంగా నిలుస్తున్నాయని వివరించారు. అగ్నికి ఆజ్యం తోడైనట్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు ఇంటి లోని గ్యాస్ సిలిండర్లు పేలడం వలన సర్వం కోల్పోయి, అనాథలుగా మిగిలిన యర్నగూడెం లోని ఈ రెండు కుటుంబాలకు మేమున్నామంటూ ఆపన్న హస్తం అందించిన మానవత్వం ఉదయించిన మహోన్నతమైన వ్యక్తులకు ఈ సందర్భంగా సుంకవల్లి సత్తిరాజు ధన్యవాదాలు తెలియచేసారు. కేరళ లోని వయనాడ్ ప్రకృతి విధ్వంసంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళ మందించినట్టు సుంకవల్లి సత్తిరాజు పేర్కొన్నారు.



# పించన్ల ప్యూరిఫికేషన్ ఫికేషన్ ప్రక్రియ పూర్తి

## ఎంపిడిఓ కృష్ణ మోహన్



అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ : అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్ కు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇటీవల పించన్ల పంపిణీ, డేటా ప్యూరిఫికేషన్ పై జారీ చేసిన నూతన మార్గదర్శకాలు , విధి విధానాల పై ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ అవగాహన కల్పించారు అల్లవరం మండలం కు సంబంధించి ఆగస్టు నెలలో రిపోర్ట్ అయిన 36 డెత్ కేసు లను సమావేశంలోనే సెక్రెటరీ లాగిన్ లో అప్రూవ్ చేసి డేటా బేస్ నుండి తొలగించడం జరిగింది. అదే విధంగా ఈ నెలలో మండలంలో పంపిణీ చేయని 88 పింఛన్ల కు కారణాలు ఆన్లైన్ లో నమోదు చేశారు. ఈ 88 పింఛన్లకు బట్వాడా చేయని సొమ్ము కూడా ప్రభుత్వ ఖాతాకు ఈ రోజు జమచేయించడం జరిగిందిఅల్లవరం మండలం లో పింఛన్ల డేటా ప్యూరిఫికేషన్ 100% శాతం తొలి రోజే పూర్తి చేయడం జరిగింది గ్రామాల్లో త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని కార్యదర్శులను ఎంపిడిఓ కృష్ణ మోహన్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ ఓ లక్ష్మణ్ , ఈఓ ఆర్డీ ఎన్ వి సత్యనారాయణ, కార్యదర్శులు రాజమోహన్, శ్రీనివాస్, సత్యనారయణ, రాంబాబు , జె ఏ సుబ్బలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



# విద్యా కానుక కిట్లు పంపిణీ



అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ : అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో గల పల్లెపాలెం ప్రైమరీ స్కూల్ నందు సోమవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక కిట్లను గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి చేతుల మీదగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్లో సమానంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా బ్యాగలు రెండు జతల బట్టలు ప్రతి విద్యార్థి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం వి కనకదుర్గ విద్యా కమిటీ చైర్మన్ కోలా విజయదుర్గ, ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు ఓలేటి పరమేశ్వరరావు, అడపా శ్రీను పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను తదితరులు పాల్గొన్నారు

# సీతానగరం పీహెచ్సీలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలోని పిహెచ్సిలో వైద్యాధికారి ఎన్. రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం జరిగింది. వాతావరణ మార్పులు వలన వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యుల సలహా మేరకు నడుచుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధులకు దూరంగా ఉండాలని కొన్ని సూచనలు సలహాలు చేశారు. వచ్చిన రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వం బాధ్యత తీసుకుని మంచాన పడిన వ్యక్తుల దగ్గరకు వైద్య అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు, ఎం ఎల్ హెచ్ పి స్వరూప, ఏఎన్ఎం మున్నిసా, కుమారి, జ్యోతి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# రిజర్వ్ అడవిలో మొక్కలు నాటారు



శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం రాఘవపట్నం రిజర్వుడు అడవి కంటోన్మెంట్ నెంబర్ నెంబర్ 622 భూ భాగంలో ఆదివారం మొక్కలను నాటారు. సంకల్పం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆపరేషన్ వానర పధకంలో భాగంగా ఈ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ రౌతులపూడి మండల సెక్షన్ ఆఫీసర్ గంటిమళ్ళ నాగేశ్వరరావు, అటవీ బీట్ ఆఫీసర్లు కె.భీమ శంకర్, రాజ్‌కుమార్, శ్రీవిద్య, సంకల్పం సంస్థ యజమాని వై.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయుల మధ్య నందెపు పుట్టినరోజు వేడుకలు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: వెయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర మాజీ అధ్యక్షులు, ఎస్వి మార్కెట్ ఛైర్మన్, ఛాంబర్ మాజీ అధ్యక్షులు, క్రెడ్కై మాజీ అధ్యక్షులు నందెపు శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఎస్వి మార్కెట్‌లోని ఆయన కార్యాలయంలో ఆత్మీయుల మధ్య ఘనంగా జరిగింది. వైసిపి నాయకులు, ఎస్.వి మార్కెట్ కమిటీ, నూనె వర్తకులు, అపరాలు వంటి వివిధ వర్తక సంఘాల నాయకులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, పండ్ల వర్తకులు, అభిమానులు ఆయన కార్యాలయానికి విచ్చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల సమక్షంలో నందెపు శ్రీనివాస్ కేక్ కట్‌చేసి తినిపించారు. ఈ సందర్భంగా నందెపు శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పనిచేస్తామన్నారు. తనను స్వయంగా కలిసి, వివిధ మాధ్యమాల ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఎస్వి మార్కెట్ కమిటీ గౌరవ కార్యదర్శి మద్దాల రవిశంర్, పండ్ల వర్తక సంఘం అధ్యక్షులు కనకాల రాజా, వైసిపి నాయకులు ఇసుకుపల్లి శ్రీనివాస్, అడపా అనిల్‌కుమార్, కోడి కోట, కాపు సంఘం నాయకులు వక్కపాటి మురళి, ఛాంబర్ మాజీ అధ్యక్షులు బూర్లగడ్డ వెంకట సుబ్బారాయుడు, మాజీ డ్కెరెక్టర్ వలవల చిన్ని, వివిధ సంఘాల నాయకులు కుచ్చు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది నకుల సురేష్ విలేకరుల సమావేశం

సీతానగరం వాయిస్ న్యూస్ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కేంద్రంలో న్యాయవాది నకుల సురేష్ తన ఆఫీసులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో రఘుదేవపురం ఉపసర్పంచిగా చేసిన కాంద్రు శ్రీనివాసరావు పై రఘుదేవపురం పంచాయతీలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేశారని గతంలో ఫిర్యాదు చేయగా ఫిర్యాదుపై పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించి ఈ ఫిర్యాదు పై విచారణ చేసి తగు చర్యలు తీసుకుని ఒక నివేదికను కమిషనర్ పంచాయతీరాజ్ శాఖ వారికి పంపాలని కోరుతూ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్, పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టుగా గతంలో పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు .నేను కేవలం కాంద్రు శ్రీనివాసరావు రఘుదేవపురం గ్రామ ఉప సర్పంచిగా ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేశారని మాత్రమే చెప్పడం జరిగిందని,వేరే దాని గురించి నేను మాట్లాడలేదని ఆయనపై ఏ విధమైన అనుచిత వ్యాఖ్యలు చేయలేదని తెలియజేశారు



.పంచాయితీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టి సర్పంచ్ కుర్చీలో అనుచరులను కూర్చోబెట్టి దళిత మహిళ సర్పంచిని మీరు అవమానపరిచారు. వయసులో మీరు పెద్దవారని మీరంటే నాకు చాలా గౌరవమని, నన్ను కూడా మీరు గౌరవంగా చూశారని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ గురించి మాట్లాడాను గాని ఇసుక ర్యాంపుల గురించి పంచాయతీ లేఅవుట్లు గురించి వేరే వేరే విషయాలు నేను మాట్లాడలేదు విచారణ జరిగిన తర్వాత నిధులు దుర్వినియోగం జరిగిందనే విషయం వాస్తవమా? అవాస్తవమా? అని తేల్చే బాధ్యత జిల్లా కలెక్టర్ లేదా జిల్లా పంచాయతీ అధికారులదని వారే నిగ్గు తేల్చాలని అంత వరకు మేము సంయవనంతో ఎదురు చూస్తాము. అయితే నా మీద కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. దానిపై నేనేమీ ప్రస్తుతానికి మాట్లాడదలచుకోలేదని మీ మీద చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా ఉంటాయని, మీకు తెలుసో లేదో కొండలు తవ్వకాల గురించి మాట్లాడుతున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే గాని మాట్లాడలేని మీరు, పదిమంది ప్రక్కన ఉంటేనే గాని ప్రెస్ మీట్ పెట్టలేని మీరు నా వ్యక్తిత్వం గురించి మాట్లాడే హక్కు మీకు లేదు మీరు చాలా జాగ్రత్తగా మాట్లాడాలని తొందరలోనే మీమీద చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# ప్రేమలు పిల్ల జాక్ పాట్

సినీ వాయిస్ CINEMA



మలయాళంలో ప్రేమలు సినిమాలో హీరోయిన్ గా నటించిన మమిత బైజుని అంత ఈజీగా ఎవరు మరిచిపోరు. ప్రేమలు చిత్రంలో మమిత పెర్ఫార్మెన్స్, స్టైల్ కి కుర్రాళ్ళు క్లీన్ బౌల్డ్ అయిపోయారు. ఈ సినిమా తెలుగు, తమిళ్ భాషలలో కూడా డబ్బింగ్ అయ్యి రిలీజ్ అయ్యింది. తెలుగులో కూడా ప్రేమలు సినిమాకి సూపర్ హిట్ టాక్ వచ్చింది. దీని తర్వాత మమితకి టాలీవుడ్ లో అవకాశాలు వస్తాయని అందరూ భావించారు. అయితే అంతకంటే ముందుగా కోలీవుడ్ లో మమిత బైజు అడుగుపెట్టింది. జీవీ ప్రకాష్ కుమార్ కి జోడీగా రెబల్ సినిమాలో మమిత నటించింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. కొన్ని నెలల క్రితం విష్ణు విశాల్, అరుణ్ విజయ్ కాంబినేషన్ లో స్టార్ట్ అయిన మల్టీ స్టారర్ చిత్రానికి మమిత బైజు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మూవీ షూటింగ్ దశలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్ లో మమిత బైజు అవకాశం సొంతం చేసుకుందంట. ఇళయదళపతి విజయ్ హీరోగా 69వ సినిమా ఇప్పటికే హెచ్ వినోత్ దర్శకత్వంలో కన్ఫర్మ్ అయ్యింది. కెవిఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించనుంది. ఈ మూవీలో ఆమె పాత్రకి మంచి ప్రాధాన్యత ఉంటుందంట. ఈ కారణంగానే మమిత బైజుని ఎంపిక చేసినట్లు ప్రచారం నడుస్తోంది. విజయ్ ప్రస్తుతం వెంకట్ ప్రభు దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు. దీని నుంచి ఇప్పటికే రెండు సాంగ్స్ ప్రేక్షకుల ముందుకొచ్చాయి. టైం ట్రావెల్ కాన్సెప్ట్ తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇక దీని తర్వాత హెచ్ వినోత్ దర్శకత్వంలో సినిమాని విజయ్ స్టార్ట్ చేస్తాడనే మాట వినిపిస్తోంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా మూవీగా ఈ సినిమా ఉండబోతుందంట. ఈ సినిమాకి సంబందించిన అఫీషియల్ ప్రకటన త్వరలో వచ్చే అవకాశం ఉందంట. మరో వైపు మమిత బైజుకి తెలుగులో కూడా ఆఫర్స్ వస్తున్నాయంట.

## కాక పుట్టిస్తున్న కపూర్ బ్యూటీ



ఇదిగో ఇక్కడిలా బ్లూ కలర్ ఫ్లోలర్ దుస్తుల్లో కపూర్ బ్యూటీ అందాల ఆరబోస్తూ అగ్గి రాజేసింది. ఫేమస్ అవ్వడానికి సినిమాలతో పనేముంది. చేతిలో ఫోన్ అందులో ఇన్ స్టా గ్రామ్ ఉంటే చాలు. ఫేమస్ అవ్వడానికి అంతకు మించిన ఆయుధం ఏముంటుందని? నవతరం మోడల్స్ అంతా నిరూపిస్తున్నారు. సినిమాల్లో నటించకుండానే అంతకు మించిన పాపులారిటీని దక్కించుకుంటున్నారు. ఇన్ స్టా వంటి మాధ్యమాల ద్వారానే లక్షలు సంపాదిస్తున్నావారెంతో మంది. స్టార్ హీరోయిన్లు సైతం సినిమా ఛాన్సులు లేకపోతే పాలోయింగ్ నే ఎన్ క్యాష్ చేసుకుంటున్నారు. ప్రేమలు పిల్ల మరో జాక్ పాట్ తమ సోషల్మీడియా ఖాతాల్లో బ్రాండ్స్ ని ప్రమోట్ చేస్తూ లక్షలు సంపాదిస్తున్నారు. భామా మణులకు ఇది అదనపు ఆదాయం గా కనిపిస్తుంది. బాలీవుడ్ హాట్ బ్యూటీ, ఫ్యాషనిస్ట్ ఆకాంశ రంజన్ కపూర్ చేసింది కొన్ని సినిమాలే అయినా సోషల్ మీడియలో తిరుగులేని బ్యూటీగా వెలిగిపోతుంది. ఎప్పటికప్పుడు హీటెక్కించే ఫోటోలతో కుర్రకారులో గుబులు పుట్టిస్తుంది. వైవిధ్యమైన భంగిమలతో స్టైల్ కా బాప్ అనిపిస్తుంది. తాజాగా అమ్మడు మరోసారి చెలరేగిందిలా. ఇదిగో ఇక్కడిలా బ్లూ కలర్ ఫ్లోలర్ దుస్తుల్లో కపూర్ బ్యూటీ అందాల ఆరబోస్తూ అగ్గి రాజేసింది. తన లో బ్యూటీని అంతటి ఆవిష్కరిస్తూ వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులి చ్చింది. పాలునరుగల సౌందర్యాన్ని ఎంతో అందంగా తీర్చి దిద్దింది. నెక్ పై అందమైన హారం ధరించింది. చెవు లకు మ్యాచింగ్ పెద్ద పెద్ద బుట్టలు ధరించింది. చేతికి ఎంపిక చేసుకున్న బ్యాండ్...కాళ్లకు ధరించిన హీల్స్ ప్రతీది ఆకాంశ లో బ్యూటీని హైలైట్ చేసాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అమ్మడి అభిమానులు హాట్ కామెంట్లతో చెలరేగు తున్నారు. ఓసారి అమ్మడి పాస్ట్ లైఫ్ లోకి వెళ్తే.. 2021 లో నెట్ ఫ్లిక్స్ వెబ్ సిరీస్ తో అడుగు పెట్టింది.

## మిస్టర్ బచ్చన్.. ఓ పనైపోయింది



మాస్ మహారాజా రవితేజ ప్రధాన పాత్రలో నటిస్తున్న "మిస్టర్ బచ్చన్" సినిమా షూటింగ్ ఇన్ని రోజులు గ్యాప్ లేకుండా షూటింగ్ జరుపుకుంది. కరెక్ట్ గా ప్లాన్ చేస్తే మాస్ రాజా తో జెట్ స్పీడ్ లో వర్క్ ఫినిష్ చేయవచ్చు అని మరోసారి రుజువయ్యింది. ఇక ఫైనల్ గా సినిమా షూటింగ్. ఈ రోజుతో పూర్తయింది. ఈ సినిమా ఆగస్ట్ 15న, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోన్న విషయం తెలిసిందే. ఇప్పటికే చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌ను వేగంగా కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో దర్శకుడు హరీష్ శంకర్ సోషల్ మీడియా ద్వారా షూటింగ్ ముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు. మిస్టర్ బచ్చన్ షూట్ పూర్తి అయింది. ఆఖరి రోజు చివరి పాట షూట్ కూడా పూర్తయింది. 14న ప్రీమియర్స్, 15న గ్రాండ్ రిలీజ్‌కి సూపర్ ఎక్సైటెడ్‌గా ఎదురుచూస్తున్నా. మా నిర్మాత విశ్వ ప్రసాద్ గారికి, ఆయన అందించిన అపారమైన సపోర్ట్‌కి నేనెప్పటికీ రుణపడి ఉంటా," అని హరీష్ శంకర్ ట్విట్టర్ పేర్కొన్నారు. అలాగే ఆగస్ట్ 7న సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. మిస్టర్ బచ్చన్ సినిమా కమర్షియల్ అంశాలన్నింటిని సమర్థవంతంగా మిళితం చేస్తూ ప్రేక్షకులకు కావలసిన ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజ్‌ను అందించబోతోందని టీమ్ ధీమా వ్యక్తం చేస్తోంది. రవితేజ కాంబినేషన్‌లో హరీష్ శంకర్ ఇప్పటికే గబ్బర్ సింగ్ వంటి సూపర్ హిట్‌ను అందించిన సంగతి తెలిసిందే. అదే కాంబినేషన్ ఇప్పుడు మిస్టర్ బచ్చన్‌తో మళ్ళీ మాయ చేయబోతోందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల విడుదలైన రొమాంటిక్ పోస్టర్ సినిమాపై హైప్ పెంచింది. ఇందులో రవితేజ, హీరోయిన్ భగ్యశ్రీ బోర్స్ మధ్య రొమాంటిక్ సీన్ కనిపిస్తుంది. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ఈ చిత్రంతో భగ్యశ్రీ బోర్స్ హీరోయిన్‌గా టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్నారు.

క్రీడా వాయిస్


# భారత హాకీ జట్టుకు భారీ షాక్ !

## సెమ్మిస్‌లో కీలక ఆటగాడు దూరం..!



పారిస్ ఒలింపిక్స్‌లో సెమీస్‌కు భారత హాకీ జట్టు చేరిన విషయం తెలిసిందే. భారత జట్టు జర్మనీతో మంగళవారం తలపడనుంది. అయితే ఈ మ్యాచ్‌లో భారత కీలక ఆటగాడు, డిఫెండర్ అమిత్ రోహిదాస్ అందుబాటులో ఉండడం లేదు. బ్రిటన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో అమిత్ రెడ్‌కార్డ్ అందుకుని బయటకు వెళ్లాడు. దీంతో ఒలింపిక్ కమిటీ అమిత్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధించింది. అయినప్పటికీ భారత జట్టు 10 మందితోనే ప్రత్యర్థిని ఎదుర్కొని విజయం సాధించింది. అమిత్‌పై ఒలింపిక్ కమిటీ వేటు వేయడాన్ని భారత హాకీ సంఘం తీవ్రంగా స్పందించింది. "ఇలాంటి ఘటనలతో ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది. అధికారిక ప్రక్రియపై కోచ్‌లు, అభిమా నులకు ఉన్న విశ్వాసాన్ని ఇవి దెబ్బతీస్తాయి. క్రీడ సమగ్రతను నిలబెట్టడానికి, భవిష్యత్‌లో జరగబోయే మ్యాచులనైనా సరిగ్గా జరిగేలా మున్ముందు సమీక్షించాలని ఒలింపిక్ సంఘాన్ని కోరుతున్నాం" అని హాకీ ఇండియా ఒక ప్రకటనలో కోరింది.

## ఇంగ్లండ్ లెజెండరీ క్రికెటర్ కన్నుమూత



ఇంగ్లండ్ క్రికెట్‌లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఇంగ్లండ్ లెజెండరీ క్రికెటర్ గ్రాహం థోర్ప్(55) కన్నుముశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గ్రాహం థోర్ప్.. ఆదివారం అర్ధ రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు సోమవారం సోషల్ మీడియా వేదికగా ధ్రువీకరిచింది. ఈ దివంగత క్రికెటర్‌కు ఈసీబీ ఎక్స్ వేదికగా నివాళులు అర్పించింది. థోర్ప్ 1993-2005 కాలంలో ఇంగ్లండ్ తరపున 100 టెస్టులు, 82 వన్డేలు ఆడారు. ఈ రెండు ఫార్మాట్లలో ఆయన వరుసగా 6744, 2380 పరుగులు చేశారు. గ్రాహం కెరీర్‌లో 16 టెస్ట్ సెంచరీలు కూడా ఉన్నాయి. అదేవిధంగా ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 341 మ్యాచ్‌ల్లో 21937 పరుగులు చేశారు. గ్రాహం థోర్ప్ రిటైర్మెంట్ తర్వాత ఇంగ్లండ్ జట్టు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత అఫ్గానిస్తాన్ హెడ్ కోచ్‌గా థోర్ప్ ఎంపికయ్యారు. కానీ హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే ఆయన అనారోగ్యం బారిన పడ్డారు.

# 44ఏళ్ల హాకీ చరిత్రకు అడుగు దూరంలో హర్మన్‌ప్రీత్ సేన



పారిస్ ఒలింపిక్స్‌లో నేడు దృష్టి ప్రధానంగా హాకీపైనే నెలకొంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే భారత్ పతకాన్ని ఖాయం చేసుకోనుండడమే ఇందుకు ప్రధాన కారణంగా. ఇక అమిత్ రోహిదాస్ బ్రిటన్‌తో మ్యాచ్ సందర్భంగా రెడ్‌కార్డుకు గురయ్యాడు. దీంతో అతడు లేకుండానే సెమీఫైనల్ మ్యాచ్ కూడా భారత్ ఆడాల్సిన పరిస్థితి నెలకొంది. అనుభవజ్ఞుడైన డిఫెండర్ అమిత్ సెమీస్‌లో జట్టుకు అందుబాటులో లేకపోవడం పెద్ద లోటే. అయితే.. క్వార్టర్స్‌లో రిఫరీ అమిత్‌కు రెడ్ కార్డ్ ఇచ్చాక పదిమందితోనే ఆడిన భారత జట్టు.. గోల్ కీపర్ శ్రీజేష్ ప్రతిభతో బ్రిటన్‌ను కంగుతినిపించింది. దీంతో 16మంది ఆటగాళ్లతో పారిస్‌కు చేరిన భారత హాకీజట్టుకు 15మంది ఆటగాళ్లు మాత్రమే అందు బాటులో ఉన్నారు. దీంతో ఎవరెవరిని తుదిజట్టులో చోటు కల్పించాలనే అంశంపై హాకీ ఇండియా (హెచ్ఐ) నిమగ్నమై ఉంది. నెదర్లాండ్స్-స్పెయిన్ జట్ల మధ్య తొలి సెమీస్ పోరు జరగనుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 5.30గం॥లకు జరగనుండగా.. భారత్-జర్మనీ మ్యాచ్ రాత్రి10.30గం॥లకు జరగనుంది.

**హాకీ ఇండియా అప్పీల్ కొట్టివేత :** ఒలింపిక్స్ సెమీఫైనల్‌కు ముందు భారత హాకీ జట్టుకు పెద్ద షాక్. స్టార్ డిఫెండర్ అమిత్ రోహి దాస్‌పై నిషేధాన్ని సవాల్ చేస్తూ హాకీ ఇండియా (హెచ్ఐ) చేసిన అప్పీల్‌ను అంతర్జాతీయ హాకీ సమాఖ్యకొట్టేసింది. 'ఆగస్టు 4న బ్రిటన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో రోహిదాస్ ఎఫ్ఐహెచ్ నియమ నిబ ంధలను ఉల్లంఘించాడని ఎఫ్ఐహెచ్ వెల్లడించింది.

**క్వార్టర్స్‌కు చేరిన నిషా దహియా :** మరోవైపు, రెజ్లింగ్ మహిళల ఫ్రిస్టైల్ 68 కేజీల విభాగంలో నిశా దహియా క్వార్టర్స్‌కు చేరింది. ప్రిక్వార్టర్స్‌లో ఆమె 6-4తో టెటియానా సోవా రిజ్కో (ఉక్రెయిన్)పై విజయం సాధించింది. తొలుత 1-4తో వెనుకబడిన నిశా.. తర్వాత గొప్పగా పుంజుకుని అద్భుతమైన విజయాన్ని సాధించింది. నిశా దహియా క్వార్టర్స్‌లో ఉత్తర కొరియాకు చెందిన సోల్ గమ్‌తో తలపడనుంది.

**మహిళల టిటి క్వార్టర్స్‌కు భారత్ :** మహిళల టేబుల్ టెన్నిస్ (టిటి) టీం క్వార్టర్‌ఫైనల్స్‌కు భార తజట్టు ప్రవేశిం చింది. సోమ వారం జరిగిన మహిళల టీం విభాగంలో భారత్ 3-2సెట్‌ల తేడాతో రొమేనియాపై సంచలన విజ యం సాధించింది. మనిక బత్రా నేతృత్వంలోనే మహిళల టీం సోమవారం జరిగిన ప్రి క్వార్టర్స్‌లో అద్భుతం చేసింది. తొలి రెండు మ్యాచ్‌లు ముగిసే సరికి భారత్ 0-2తో వెనుకబడింది. ఆ తర్వాత శ్రీజ ఆకుల-అర్చన జంట 11-9, 12-10, 11-7తో, మనిక బత్ర 11-5, 11-7, 11-7తో గెలిచి 2-2తో స్కోర్‌ను సమం చేశారు. ఇక నిర్ణయాత్మక సింగిల్స్‌లో మనిక 11-5, 11-9, 11-9తో రొమేనియా ప్లేయర్‌ను చిత్తుచేసి చరిత్ర సృష్టించింది.

**కాంస్య పతక పోరులో లక్ష్యసేన్ ఓటమి :** బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ కాంస్య పతక పోరులో లక్ష్యసేన్ 21-13, 16-21, 11-21తో జియా లీ(మలేషియా) చేతిలో పోరాడి ఓడాడు. తొలి సెట్ ఆరంభంలో దూకుడుగా ఆడి 15-9తో భారీ ఆధిక్యంలో నిలిచాడు. రెండో గేమ్‌లో భారత షట్లర్ 8-5తో ఆధిపత్యం చెలాయించాడు. ఆ తర్వాత కుడిచేతికి గాయం కావడం లక్ష్యసేన్ ఆటపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. దీంతో ఆ సెట్ కోల్పోయాడు. మూడో సెట్‌లో లక్ష్యసేన్ మోచేతి నుంచి రక్తం కారుతుండడంతో ఒత్తిడికి గురైన భారత షట్లర్ 2-8తో వెనకబడ్డాడు. ఈ క్రమంలో పలుమార్లు లక్ష్యసేన్ గాయంతో ఇబ్బంది పడ్డాడు. దీన్ని అవకాశంగా తీసుకున్న జియా-లీ దూకుడుగా ఆడి గేమ్‌తోపాటు మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు.

**ఒక్క పాయింట్‌తో :** స్కీట్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ కాంస్య పతక పోరులో భారత్ ఒక్క పాయింట్ తేడాతో పతకం కోల్పోయింది. భారత షూటర్లు మహేశ్వరి చౌహాన్, అనంత్‌జిత్ సింగ్ ద్వయం 43-44 చైనా జోడి జియాంగ్, జియాన్లిన్ చేతిలో ఓడింది.

**అందరి దృష్టి నీరజ్‌పైనే :** టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకంతో సత్తాచాటిన నీరజ్ చోప్రా ఈ ఒలింపిక్స్‌లో తన తొలి ప్రదర్శనను మంగళవారం చేయనున్నాడు. మ.3.20నుంచి జావెలిన్ త్రో పోటీలు జరగనున్నాయి. గ్రూప్-ఎ, బి నుంచి మొత్తం 32మంది త్రోయర్లు పాల్గోనుండగా.. టాప్-8 త్రోయర్స్ ఫైనల్‌కు అర్హత సాధించనున్నారు. టోక్యోలో నీరజ్ 88.07మీ. విసిరి బంగారు పతకం సాధించి చరిత్ర సృష్టించాడు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్

బిజినెస్ వాయిస్

సినీ వాయిస్

క్రైం వాయిస్

హెల్త్ వాయిస్

కిసాన్ వాయిస్

విద్యా వాయిస్

సక్సెస్ వాయిస్

వనిత వాయిస్

కిడ్స్ వాయిస్

తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com